ఆగస్టు 2024
రు. 20/-

# చైతన్యం

సంకల్ప బలం

సామాజిక విలువల మాసపత్రిక



## 78 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

RNI No. TELTEL/2011/39497 AUGUST 2024 POSTAL NO. HSE/1043/2017-19
Date of Publication:1st August Date of Posting:8th August







Published, Edited and Printed by T Shanti at Flat No. 504, Tower A06, Rajiv Sahabhavana Nagole-Bandlaguda, Hyderabad-500068. Phone 9490571297 email: teega51@gmail.com , www.chaitanyam.net, Printed at Planographers, 5-8-300, Chirag Ali Lane, Abids, Hyderabad-500001.




వ్యవస్థాపక సంపాదకురాలు

**తీగవరపు శాంతి**

# చైతన్యం

సంకల్ప బలం

సామాజిక విలువల మాస పత్రిక

ఆగస్టు 2024

సంపుటి -13 సంచిక - 11


## ఈ సంచికలో....


| | |
|---|---|
| సంపాదకీయం | 4 |
| భూరి విరాళం | 7 |
| ఎస్ బి ఐ చైర్మన్ గా తెలుగు తేజం | 8 |
| రాజధానికి దీటుగా వరంగల్ | 9 |
| స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు | 10 |
| వార్తా విశేషాలు | 13 |
| బంగ్లాదేశ్ లో తిరుగుబాటు | 18 |
| ప్యారిస్ ఒలింపిక్స్ | 21 |
| బ్రహ్మాఖండం | 24 |
| పరమశివుని ద్వాదశ జ్యోతిర్లింగాలు | 26 |
| సంభాషణ సంస్కృతం | 34 |
| జాతిపితకు డలాస్ లో రేవంత్ నివాళులు | 37 |
| సూరేకాంతం | 39 |
| ఉపాయం గల ఉపాధ్యాయుడు | 42 |
| కలియుగ ప్రత్యక్షదైవం | 47 |
| తెలుగు సాహిత్య చరిత్ర | 49 |



రచనలలోని అభిప్రాయాలు రచయితలవి మాత్రమే. పత్రిక యాజమాన్యానికి ఎటువంటి సంబంధమూ లేదు.

భారత దేశ ప్రజలందరికీ రాఖీ శుభాకాంక్షలు

దాదాపు 200 ఎకరాల్లో 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ'

రాష్ట్రంలో భవిష్యత్ ఒలింపిక్ చాంపియన్లను సిద్ధం చేసేందుకు 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటి' ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దాదాపు 200 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించనున్న ఫ్యూచర్ సిటీ (ఫోర్త్ సిటీ ) లోని స్పోర్ట్స్ హబ్ లో దీన్ని ఏర్పాటు చేస్తారు. ఇందులో డజనుకు పైగా స్పోర్ట్స్ అకాడమీలు రానున్నాయి. అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలతో పాటు స్పోర్ట్స్ సైన్స్, మెడిసిన్ సెంటర్లు అందుబాటులో ఉంటాయి. దీనికి అనువైన స్థలం కోసం హకీంపేట లోని స్పోర్ట్స్ స్కూల్, గచ్చిబౌలి లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను పరిశీలిస్తున్నారు. ఇటీవల దక్షిణ కొరియా వెళ్ళినప్పుడు సీఎం రేవంత్ రెడ్డి సియోల్ లోని కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ని సందర్శించారు. ఇటీవల పారిస్ లో జరిగిన ఒలింపిక్స్ లో దక్షిణ కొరియా 32 పతకాలు సాధించగా ... వాటిలో 16 పతకాలు కొరియన్ క్రీడావర్సిటీ క్రీడాకారులే తెచ్చారు. 2028లో లాస్ ఏంజెల్స్ లో జరగనున్న ఒలింపిక్స్ లో మన దేశ పనితీరు మెరుగు పరిచేందుకు, తెలంగాణలో స్థాపించనున్న 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ' లో ఉండవలసిన మౌలిక సదుపాయాలపై సూచనలు ఇచ్చి, సహాయ సహకారాలు అందించాలని మహీంద్రా గ్రూపు సంస్థల చైర్మన్ ఆనంద్ మహీంద్ర ను రేవంత్ రెడ్డి కోరారు.

స్థానిక సంస్థల ఎన్నికలు కులగణన చేపట్టిన తర్వాత -- మంత్రి పొన్నం

రవీంద్రభారతి లో సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమ వేడుకల్లో ఉప ముఖ్య మంత్రి భట్టి మాట్లాడుతూ, భవిష్యత్ తరాలకు సర్వాయి పాపన్న స్ఫూర్తి గాథలు తెలియాలన్నారు. ఆయన గ్రామాన్ని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దుతామని, పాపన్న గౌడ్ పర్యాటక కేంద్రానికి రూ 4. 70 కోట్లు కేటాయించినట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ .. ' కుల గణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తాం అని, కుల గణన పై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని, 2 లక్షల మంది గీత కార్మికులకు సేఫ్టీ కిట్లు అందిస్తాం అని అన్నారు. చరిత్రలో నిలిచిపోయేలా సర్వాయి పేట కోటను అభివృద్ధి చేస్తాం అని పేర్కొన్నారు.

త్వరలో నూతన పారిశ్రామిక విధానం-పెట్టుబడులపై దుష్ప్రచారం వద్దు-విలేకరులతో మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణాలోకి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించే ప్రోత్సాహకాలు, యువతకు ఉద్యోగాలు లభించేలా త్వరలో కొత్త పారిశ్రామిక విధానాన్ని ప్రకటించనున్నట్లు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అమెరికా, దక్షిణ కొరియా పర్యటనల్లో రూ. 35,800 కోట్ల విలువైన పారిశ్రామిక అవగాహన ఒప్పందాలు జరిగాయని చెప్పారు. పరిశ్రమలు తరలిపోతున్నాయంటూ భారాస చేస్తు న్న దుష్ప్రచారాలు మానుకోవాలని, పెట్టుబడులపై ఇలాంటి ప్రచారాలు చేయడం తగదని సూచించారు.

గంగలో కలిసిన పార్టీ భారాస --- కేంద్ర మంత్రి బండి సంజయ్

భారాస ను భాజపా లో విలీనం చేసినా ఎలాంటి ప్రయోజనం లేదని, భారాస గంగలో కలిసిన పార్టీ అని, అవినీతి, కుటుంబ పార్టీలకు భాజపా దూరమని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కేసీఆర్, కేటీఆర్ ను ప్రజలు ఛీదరించుకుంటున్నారని, భారాస త్వరలోనే కాంగ్రెస్ లో విలీనం కాబోతోందని జోస్యం చెప్పారు బండి సంజయ్.

ఏపీ వార్తలు :

రాష్ట్రంలో ఏడు కొత్త ఎయిర్ పోర్టులు ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం ఉన్న ఏడు ఎయిర్ పోర్టుల-

ను 14 కి పెంచేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడును ఆ శాఖ అధికారులను కోరారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చిందేందుకు ఢిల్లీ వెళ్ళిన సీఎం, పౌర విమానయాన శాఖ కార్యాలయానికి వెళ్లి, రామ్మోహన్ నాయుడు, ఆ శాఖ అధికారులతో కలిసి చర్చించారు. ఏపీలో సివిల్ ఏవియేషన్ రంగం అభివృద్ధిపై చంద్రబాబు సమీక్షించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏడు ఎయిర్ పోర్టులు పనిచేస్తున్నాయి. కొన్నిటిలో టెర్మినల్ సామర్థ్యాలు పెంచే పనులు చేపడుతున్నాం. వీటిని పూర్తి చేయాలని, కొత్త విమానాశ్రయాలు నిర్మించాలని అడిగారు. భూమి గుర్తిస్తే నిర్మిస్తామని హామీ ఇచ్చామని విలేకర్లతో మాట్లాడుతూ రామ్మోహన్ నాయుడు అన్నారు.

బడ్జెట్ సాయం సత్వరం అందించండి --చంద్రబాబు

కేంద్ర ప్రభుత్వం జూలై 23 న ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కు చేసిన కేటాయింపులకు సంబంధించిన నిధులను వేగంగా విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, హోమ్ మంత్రి అమిత్ షా లకు ఇదే మాట చెప్పారు.

ఫ్రీహోల్డ్ భూముల్లో చేతులు మారిన 125 ఎకరాల భూమి

ఫ్రీహోల్డ్ భూములపై సమగ్ర విచారణ చేస్తామని, ఏ ఒక్క రైతుకు అన్యాయం జరిగిందని తేలినా వాటిని వెనక్కి తీసుకుని బాధితులకు అప్పగిస్తామని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ .పి. సిసోదియా వెల్లడించారు.

జాతీయ వార్తలు :.

కోలకత్తా లో వైద్యురాలిపై హత్యాచారం కేసు --- తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో సెగలు కోల్ కత్తాలో ని ఆర్జీ కార్ వైద్య కళాశాలలో రెసిడెంట్ డాక్టర్ పై హత్యాచారం ఘటన తృణమూల్ కాంగ్రెస్ లో ప్రకంపనలు సృష్టిస్తోంది. పార్టీ నేతలే పరస్పరం తప్పు పట్టుకునే పరిస్థితి నెలకొంది. నిందితుడు అంత శక్తిమంతంగా అయ్యేందుకు ఎవరు కారణమని విమర్శించారు. నిందితుడు వైద్యురాలిపై అత్యాచారానికి పాల్పడి, హత్య చేసిన కేసు దేశవ్యాప్తంగా సంచలంగా మారింది. ఈ నేపథ్యం లో ఈ కేసును సిబిఐ దర్యాప్తు చేపట్టింది. అదే సమయంలో ఆధారాలు చెరిపేందుకు అల్లరి మూకలు యత్నించడం, పోలీస్ కమిషనర్ హడావిడిగా ప్రెస్ మీట్ పెట్టి పలు విషయాలను మీడియాకు చెప్పడం చర్చనీయాంశమైంది. ఈ వ్యవహారాన్ని సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆగస్టు 20 న ఈ కేసును విచారించనుంది. ఈ క్రమంలోనే కేసు విచారణ చేపట్టనున్నట్లు సుప్రీం వెబ్ సైట్ లో పొందుపరిచింది.

అన్ని రంగాల్లోనూ మేధావులు పెరగాలి -- వీఐటీ స్నాతకోత్సవంలో కిషన్ రెడ్డి

దేశానికి చెందిన ఐటీ నిపుణులు, గణిత మేధావులూ ప్రపంచాన్ని శాసిస్తున్నారు. అన్ని రంగాల్లో ఇదే ఒరవడి కొనసాగించాలి. పట్టభద్రులు దీన్ని సాధించాలి అని కేంద్ర బొగ్గు, గనుల శాఖా మంత్రి కిషన్ రెడ్డి యువతకు పిలుపునిచ్చారు.చెన్నై వీఐటీ లో జరిగిన స్నాతకోత్సవంలో పాల్గొని, వికసిత భారత్ కు విద్యార్థులే ఆయువుపట్టు అని ప్రధాని మోడీ ధైర్యంగా ఉన్నారని తెలిపారు.

ఫెర్రీస్ వీల్ తిరుగుతుండగానే మంటలు -- సందర్శకుల హాహాకారాలు

మ్యూజిక్ ఫెస్టివల్ లో సరదాగా కాలక్షేపం చేస్తున్న వారికి ఫెర్రీస్ వీల్ తిరుగుతుండగానే మంటలు చెలరేగడంతో అందులో ఉన్న సందర్శకులు హాహాకారాలు పెట్టగా... కింద ఉన్నవారు కూడా తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఈ ఘనటనలో 30 మందికి పైగా గాయాలయ్యాయి.

వ్యవస్థలను హసీనా నాశనం చేశారు -- బంగ్లా సారధి యూనస్

ప్రధానిగా ఉన్న సమయంలో అధికారాన్ని కాపాడుకునేందుకు షేక్ హసీనా అన్ని వ్యవస్థలను నాశనం చేశారని బంగ్లాదేశ్ తాత్కాలిక పాలకుడు మహమ్మద్ యూనస్ ఆరోపించారు. దేశం అనేక విధాలుగా గందరగోళ పరిస్థితుల్లో చిక్కుకుపోయిన సమయంలో సారథ్యం వహించి, బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు. శాంతిభద్రతలను అదుపులోకి తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని, తొలిసారి దౌత్య వేత్తలను ఉద్దేశించి యూనస్ మాట్లాడారు. అధికారం కోసం హసీనా నియంతృత్వ ధోరణిలో ప్రతి వ్యవస్థను నాశనం చేశారు. న్యాయ వ్యవస్థ విచ్ఛిన్నమైంది. ప్రజాస్వామ్య హక్కులను కాలరాశారు. ఎన్నికల్లో అవకతవకలు జరిగాయి. రాజకీయ ప్రోద్బలంతో బ్యాంకులు లూటీ చేశారు. ఖజానాను కొల్లగొట్టారు అని యూనస్ ఆరోపించారు. త్వరలోనే బంగ్లాదేశ్ సాధారణ స్థితికి చేరుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

కమలా హారిస్ తో ముఖాముఖీ లో నెగ్గేందుకు తులసీ గబ్బర్డ్ సహకారం

అమెరికా అధ్యక్ష అభ్యర్థులుగా ఖరారైన డోనాల్డ్ ట్రంప్ ,కమలాహారిస్ త్వరలోనే ఒక వేదికపై ముఖాముఖిగా తలపడనున్నారు. వచ్చే నెలలో తొలి డిబేట్ లో వీరిద్దరూ పాల్గొంటారు. డెమొక్రటిక్ పార్టీ మాజీ నాయకురాలు, భారత సంతతి నేత తులసీ గబ్బర్డ్, డిబేట్ కోసం ప్రాక్టీస్ చేస్తున్న ట్రంప్ ఈ మేరకు ఆమె నుంచి సూచనలు, సలహాలను అందుకుంటున్నారని న్యూయార్క్ టైమ్స్ వెలువరించింది.

మంకీ పాక్స్ వైరస్ ---

సాధారణ కంటికి కనిపించని ఓ చిన్న వైరస్. ఎక్కడో పుడుతుంది. ఎవరి ఒంట్లోనో ప్రవేశిస్తుంది. ఆలా ఆలా క్షణాల్లో దేశాలు, ఖండాలు దాటి ప్రపంచాన్ని చుట్టుముట్టేస్తుంది. ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. 2019 లో చైనాలో వెలుగుచూసిన కరోనా నుంచి ఇప్పుడు ప్రపంచాన్ని భయపెడుతున్న మంకీ పాక్స్ వరకూ ఇదే పరిస్థితి. ఇది ఆఫ్రికాలో బయటపడి ఇప్పుడు అన్ని దేశాలను భయకంపితులను చేస్తోంది. రాబోయే వారాల్లో కొన్ని కేసులు వెలుగు చూసి అవకాశాము ఉన్నా, మన భారత్ లో విస్తరించే ముప్పు లేదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అభిప్రాయపడింది. అమెరికాలో ఇంకా కరోనా విజృంభిస్తూనే ఉందని అక్కడి డాక్టర్లు చెపుతున్నారు. పేషంట్ లే కాదు, వారిని చూస్తున్న సిస్టర్స్, డాక్టర్లు కూడా కరోనా తో ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం కరోనా ప్రజల్లో వ్యాపించినట్లు గానే, రాజకీయనాయకులలో అధికార దాహం ఎక్కువగా ఉంది. ముందు ఏ పార్టీలో నిలబడి ప్రజల చేత ఓటు వేయించుకుని నెగ్గారు అనేది కూడా మరచి పోయి, ఎక్కడ అధికారం దొరుకుతుందో ఆ పార్టీలోకి మారిపోతున్నారు. ఇవన్నీ చూసిన ప్రజలకు, మనం ఓటు ఆ పార్టీ గుర్తుకు వేస్తే, చివరకు ఏ పార్టీలో ఉంటారో తెలియని పరిస్థితి అని వాపోతున్నారు. ప్రజలకు అర్థం కాక అయోమయానికి గురౌతున్నారు.

రాజకీయ నాయకులు ఆ విధంగా ఉంటే, ఓట్ల కోసం నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలకు, ఉచితంగా ప్రజలకు ఇచ్చే తాయిలాల కోసం కొత్తగా వచ్చిన ప్రభుత్వాలు అప్పులు చేయవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. ముందుగా ఉన్న పాలకులు ఖజానా ఖాళీ చేయగా, ఆ అప్పులు, చేసిన వాగ్దానాలు నెరవేర్చడం కోసం చేయవలసిన అప్పులు, వడ్డీలు కలిసి తడిపి మోపెడవుతుంటే, దేశ అభివృద్ధి ఎప్పటికి అని ఇటు ప్రజలు, విశ్లేషకులు ఆవేదన చెందుతున్నారు.

ఎవరు అధికారంలో ఉన్నా సరే ... మా బతుకులు బాగుంటే చాలు అనే స్థితికి వచ్చారు ప్రజలు. అధికారంలో ఉన్న నాయకులంతా అది గుర్తుంచుకుంటారని ఆశిద్దాం!



## సర్వే జనా: సుఖినో భవంతు

తీగవరపు శాంతి

# ఐఐటీ మద్రాస్ కు భూరి విరాళం

'ఐఐటీ మద్రాస్ కు నా ఆనందం కోసమే రూ. 228 కోట్ల విరాళం --- కృష్ణ చివుకుల

ఐఐటీ మద్రాస్ కు రూ 228 కోట్ల విరాళం అందించాను. దేశంలోని ఏ యూనివర్సిటీకి కూడా ఒకేసారి ఇంత పెద్ద మొత్తంలో ఎవరూ ఇచ్చిన దాఖలాలు లేవు. ఇదంతా ఎందుకు చేస్తున్నానని కొందరు అడుగుతున్నారు. నేను ఆనందంగా ఉండాలి. తద్వారా నా ఆరోగ్యం బాగుండాలని చేస్తున్నాను. ఇంతకుమించి నేనేమీ ఆశించడం లేదు' అని ఇండో మిం సంస్థ చైర్మన్ కృష్ణ చివుకుల అన్నారు. ఐఐటీ మద్రాసుకు ఇటీవల ఆయన ప్రకటించిన భారీ విరాళాన్ని అందించడానికి మంగళవారం అమెరికా నుంచి ఇక్కడకు వచ్చి, ఈ సందర్భంగా విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

అమెరికాలో 55 ఏళ్లుగా ఉంటున్న. అక్కడి యూనివర్సిటీలకు ధనికులు విరివిగా విరాళాలు ఇస్తుంటారు. సమాజంలో విద్య, ఆరోగ్యం పెంచేందుకు, పేదరికం నిర్మూలించేందుకు ఆర్థికంగా అండగా నిలబడతారు. నా దేశానికి సేవ చేయాలని నాకు నాకూ ఎన్నో ఏళ్లుగా మనసులో బలంగా అనిపిస్తోంది. అమెరికా వాళ్ళు సైతం ఐఐటీ మద్రాసు నుంచి వచ్చే ఇంజనీర్లను చూసి ఆశ్చర్య పోతుండడం చూసాను. అలాంటి చోట నేను చదువుకున్నాను. అందుకే నా దాతృత్వ కార్యక్రమాలు ఇక్కడి నుంచే మొదలు పెట్టాలని అనుకున్నాను. ఈ నిధులతో ఐఐటి మద్రాసులో పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందుతాయి. క్రీడాకారులకు ప్రోత్సాహం క్యాంపస్ నుంచి విడుదలవుతున్న మ్యాగజైన్ లకు నిధుల లభ్యత ఏర్పడుతుంది. ఐదు కేటగిరీల్లో క్యాంపస్ కు 25 ఏళ్ల పాటు ఎలాంటి ఢోకా ఉండదు అని కృష్ణ చివుకుల వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతిలో గతంలోనే పరిశ్రమలు ఏర్పాటు చేశామని వాటిని మరింతగా విస్తరిస్తామని పేర్కొన్నారు. వీరి సేవలకు గుర్తుగా ఐఐటి మద్రాసులోని ఓ అకడమిక్ బ్లాక్ కు అధికారులు ఆయన పేరు పెట్టారు. సమావేశంలో ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి. కామకోటి తదితరులు పాల్గొన్నారు.






# ఎస్ బి ఐ చైర్మన్ గా తెలుగు వ్యక్తి చల్లా శ్రీనివాసులు శెట్టి




దేశంలోనే అతిపెద్ద బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ బి ఐ) చైర్మన్ గా తెలుగు వ్యక్తి చల్లా శ్రీనివాసులు శెట్టిని కేంద్ర ప్రభుత్వం మంగళవారం ఆగస్టు 6 వ తేదీన నియమించింది. దేశంలో సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) ఈయనే. ప్రస్తుత చైర్మన్ దినేశ్ కుమార్ ఖారా ఈ నెల 28 న పదవీ విరమణ చేయనుండగా, అదే రోజు శ్రీనివాసులు బాధ్యతలు చేపడతారు. మూడేళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. అందుకు మంత్రివర్గ నియామకాల సంఘం (ఏసీసీ) ఆమోదం తెలిపినట్లు మంగళవారం ఆగస్టు 6 న ప్రభుత్వం పేర్కొంది.

పీఓ గా చేరి ... చైర్మన్ స్థాయికి ఎదిగిన చల్లా శ్రీనివాసులు....

వ్యవసాయంలో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ పట్టా పొందిన శ్రీనివాసులు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకర్స్ లో సర్టిఫైడ్ అసోసియేట్ చేసి, తన వృత్తి జీవితాన్ని 1988 లో ఒక ప్రొబేషనరీ ఆఫీసర్ గా మొదలు పెట్టి, ప్రస్తుతం అదే బ్యాంక్ లో అత్యున్నత స్థానమైన చైర్మన్ స్థాయికి చేరారు. తెలంగాణ లోని పెద్ద పోతులపాడు గ్రామంలో (జోగులాంబ గద్వాల్ జిల్లా) జన్మించిన శ్రీనివాసులు ... ఎస్ బి ఐ లో రిటైర్ అయి, డిజిటల్ బ్యాంకింగ్ పోర్టు పోలియోను పర్యవేక్షించారు. కార్పొరేట్ రుణాలు, రిటైల్, డిజిటల్ అంతర్జాతీయ బ్యాంకింగ్ లో ఆయనకి విశేష అనుభవం ఉంది. గతంలో భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన పలు టాస్క్ ఫోర్స్ లు, కమిటీలకు శ్రీనివాసులు ఆధ్వర్యం వహించారు.

ఎస్ బి ఐ ఎండీ గా రాణా అశుతోష్ కుమార్ సింగ్ ను ప్రభుత్వం నియమించింది. 2027 జూన్ 30 (పదవీ విరమణ) వరకు ఆయన ఆస్థానంలో కొనసాగుతారు. ఎస్ బి ఐ కి ఒక చైర్మన్, నలుగురు ఎండి లు ఉంటారు ప్రస్తుతం సింగ్ ఎండీ గా ఉన్నారు.



# రాజధానికి ధీటుగా వరంగల్



ఉమ్మడి వరంగల్ జిల్లా, నగర సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, తదనుగుణంగా అధికారులు చురుగ్గా పని చేయాలని ఆ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. వరంగల్ అభివృద్ధిపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. స్మార్ట్ సిటీ పనులు, భద్రకాళి దేవస్థానం, అభివృద్ధి మెగా టెక్స్ టైల్ పార్క్, వరంగల్ ఎయిర్ పోర్ట్, నర్సంపేటలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ, సమీకృత గురుకుల పాఠశాలలు, తదితర అంశాలపై చర్చించారు. హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్ ను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. వరంగల్ ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లు, ఎయిర్ పోర్ట్ కోసం చేపట్టే భూసేకరణలో రైతులకు సంతృప్తికరమైన సాయం అందించాలని అధికారులకు సూచించారు. స్మార్ట్ సిటీ పనులను డిసెంబర్ 31 లోగా పూర్తి చేయాలని, కాళోజీ కళా క్షేత్రం పనులను ఈ నెల 20 కి పూర్తి చేయాలని, వచ్చే నెలలో ముఖ్య మంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. భద్రకాళి దేవస్థానం అభివృద్ధికి ఆగమ శాస్త్ర నియమాల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. మాడవీధుల నిర్మాణంతో పాటు ఆలయం చుట్టూ రాతితో బేస్ మెంట్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నర్సంపేట వైద్య కళాశాలలో ఈ ఏడాది నుంచే అడ్మిషన్లు ప్రారంభించేలా చర్యలు తీసుకున్నందుకు వైద్యశాఖ అధికారులను మంత్రి అభినందించారు. ఈ నెల మూడో వారంలోనే కళాశాలను సీఎం ప్రారంభిస్తారని వెల్లడించారు. ఖమ్మం, వరంగల్ మధ్యలో చెత్త డంపింగ్ యార్డు ఏర్పాటుకు అవసరమైన భూమిని సేకరించాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా శాసన సభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, దొంతి మాధవ రెడ్డి, కె. నాగరాజు, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# భారత స్వాతంత్ర్య దినోత్సవం



ఆగస్టు పదిహేను భారతదేశపు స్వాతంత్ర్య దినోత్సవంగా జరుపుకోబడుతోంది. 1947 ఆగస్టు పదిహేనున భారతదేశం వందల ఏళ్ళ బానిసత్వాన్నుంచి విడుదలయింది. దానికి గుర్తుగా, స్వాతంత్ర్యానంతర కేంద్ర ప్రభుత్వం ఆగస్టు పదిహేనుని భారత స్వాతంత్ర్య దినోత్సవంగా, జాతీయ శెలవు దినంగా ప్రకటించి అమలు చేస్తోంది.

భారతదేశాన్ని బ్రిటీష్ వారు క్రమక్రమంగా ఆక్రమించుకుంటూ దేశంలోని చాలా భాగాన్ని తమ పరిపాలన క్రిందకు, కొన్ని రాజ్యాలను తమ ప్రభావం క్రిందకు తీసుకువచ్చారు. 19వ శతాబ్ది తొలినాటికి వారి ఆధిపత్యం పూర్తిగా స్థిరపడిపోయింది. 1858 వరకూ భారత దేశ సార్వభౌమునిగా మొఘల్ పరిపాలకులే ఉన్నా 19వ శతాబ్ది తొలినాళ్ళ నుంచే వారి ప్రాభవం తగ్గుతూ వచ్చింది. చివరకు 1857లో ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం జరిగి దానిలో సిపాయిలు, రాజులు ఓడిపోయాక 1858లో బ్రిటీష్ రాణి భారత సామ్రాజ్యధినేత్రి అయ్యాక దేశం బ్రిటీష్ పాలన కిందకి వచ్చింది. బ్రిటీష్ పరిపాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చేందుకు జరిగిన అనేకమైన పోరాటాల్లో ఎందరో దేశభక్తులు పాల్గొన్నారు. ప్రపంచ రాజకీయాల నేపథ్యంలోనూ, భారతీయ స్వాతంత్ర్యం పోరాటాల ఫలంగానూ దేశానికి 1947 ఆగస్టు 14న అర్ధరాత్రి సమయంలో స్వాతంత్ర్యం వచ్చింది.జై భారత్.తేదీ ప్రాధాన్యత: బ్రిటీష్ ఇండియా ఆఖరు గవర్నర్ జనరల్ మౌంట్ బాటన్ 1948లో నిర్ణీతమైన స్వాతంత్ర్య

దినాన్ని ముందుకు జరుపుతూ 1947 ఆగస్టు 15న జరగాలని నిర్ణయించారు. రెండవ ప్రపంచ యుద్ధం జపాన్ లొంగుబాటుతో ముగిసిపోయిన రోజు ఆగస్టు 15 కావడంతో భారత స్వాతంత్ర్యానికి దానిని ఎంచుకున్నారు.

వేడుకలు: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రతి సంవత్సరం ఢిల్లీలోని ఎర్రకోట వద్ద వైభవోపేతంగా జరుగుతాయి. మొదటి స్వాతంత్ర్య దినోత్సవం నాడు రాత్రి సమయంలో నెహ్రూ మాట్లాడిన మాటలివి: అనేక సంవత్సరాల క్రితమే మన భవితవ్యం గురించిన గమ్యస్థానాన్ని చేరుకొని తీరాలని మనం నిర్ణయించాం. మన ఈ నిర్ణయాన్ని పూర్తిగా, కూలంకషంగా సాధించే సమయం యిప్పుడు ఆసన్నమయింది. అర్ధరాత్రి పన్నెండు గంటలు కొట్టగానే, ప్రపంచమంతా నిద్రాదేవి ఒడిలో పారవశ్యం చెందివున్న సమయాన, భారతదేశం, పునరుజ్జీవనంతో, స్వేచ్ఛగా స్వతంత్రదేశంగాఆవిర్భవిస్తుంది.

గోల్కొండ కోటపై భారత స్వాతంత్ర్య వేడుకలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి ఏటా సికింద్రాబాదులోని పరేడ్ గ్రౌండ్స్ లో భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించబడేవి . ఆ వేడుకలలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు శాఖ వారు మాత్రమే పాల్గొనేవారు. ఈ సందర్భంగా పోలీసుల కవాతులు, భారత



సైన్య విన్యాసాలు, ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన, ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు పతాకాలు అవార్డుల ప్రదానం వంటి కార్యక్రమాలు ఉంటాయి. గోల్కొండ కోట ఎంపిక అయ్యింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, గతంలో మాదిరిగా కాకుండా సరికొత్తగా భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించాలనే ఉద్దేశంతో ఢిల్లీలోని చారిత్రాత్మక ప్రదేశమైన ఎర్రకోటలో భారత ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుతున్నట్టుగానే, ఇకపై గోల్కొండ కోటలోనే జరపాలని హైదరాబాద్ లోని చారిత్రాత్మక ప్రదేశమైన గోల్కొండ కోటపై వేడుకలు నిర్వహించాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పించారు. అందుకనుగుణంగా అధికారులతో చర్చలు జరిపి, గోల్కొండ కోటపై వేడుకలు నిర్వహించాలని నిర్ణయించారు. 2014, ఆగస్టు 5న సీఎం కేసీఆర్ గోల్కొండ కోటను సందర్శించారు. కోటలోని తారామతి మజీద్ పై భాగంలో ఉన్న బాలా-ఈ-హిస్సార్ కింది భాగంలో జాతీయ పతాకావిష్కరణ చేయాలని, తారామతి మజీద్ ఎదురుగా ఉన్న విశాలమైన పచ్చిక బయలులో 10 నుండి 12 వేల మంది కూర్చోడానికి అనువుగా ఉంటుందని నిర్ణయించారు.

ఆగస్టు 15న సీతారామ ప్రాజెక్టు ప్రారంభం --- మంత్రి ఉత్తమ్ నెల 15వ తేదీన అంటే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేళ సీతారామ ప్రాజెక్టును ప్రారంభించారు.



# రాజీవ్ సహ భావన లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ఆగస్టు 15 వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవం.

రాజీవ్ సహభావన గేటెడ్ కమ్యూనిటీలో మాత్రం వారం రోజులు ముందుగానే వచ్చేసింది. ముందుగానే పిల్లలకు, స్త్రీలకూ, మగవారికి, వయస్సుల వారీగా రకరకాల ఆటలు, పాటలు నిర్వహిస్తూ, ఎంతో హడావిడి చేశారు అక్కడి వారంతా. క్యారమ్స్, చెస్ కాంపిటీషన్, స్లో సైక్లింగ్ కాంపిటీషన్, డిబేటింగ్ కాంపిటీషన్, డ్రాయింగ్ కాంపిటీషన్, పాటల కాంపిటీషన్, డాన్స్ కాంపిటీషన్, ఈ విధంగా అన్ని వయస్సుల వారికి రకరకాల స్పోర్ట్స్, గేమ్స్ కండక్ట్ చేశారు. ఇక్కడ కమిటీ సభ్యులందరూ నెగ్గిన వారికి బహుమతులు ప్రదానం చేసి, అందరినీ ఆనందపరిచారు. అలాగే 15వ తేదీన జెండా ఎగురవేసి ఇక్కడ ఉన్న వారంతా పాల్గొనడమే కాక, చక్కటి ఉపన్యాసాలు కూడా ఇచ్చి, తమ దేశ భక్తిని చాటుకున్నారు. అలాగే సాయంత్రం కూడా అందరికీ బహుమతుల ప్రదానం చేసి, పాటలు, డాన్స్ లు, ఉపన్యాసాలతో సందడిగా గడిపారు అంతా. ఇంకా కొత్తగా అందరూ వచ్చి ఎన్నాళ్ళో కాలేదు. అయినప్పటికీ అందరూ ఒకే కుటుంబంలా ఎంతో ఉత్సాహంగా అంతా కలిసి మెలిసి అన్ని పండుగలు నిర్వహించుకోవడం నిజంగా గర్వించదగ్గ విషయం. మన బంధువులకు, మన కుటుంబాలకు దూరంగా ఉన్న మనం అందరం ప్రతి కమ్యూనిటీలో ఇలాగే ఎంతో ఆనందంగా జరుపుకోవాలని, జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలని చైతన్యం సంకల్పబలం కోరుకుంటోంది.



**నూతన పారిశ్రామిక విధానంపై అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం-- ఏపీ బ్రాండ్ ఇమేజ్ తిరిగి రావాలి-**

పరిశ్రమల స్థానాల్లో ఏపీ బ్రాండ్ ఇమేజ్ తిరిగి వచ్చేలా నూతన పారిశ్రామిక విధానం ఉండాలని సీఎం చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. దేశంలోని 5 అగ్రస్థాయి రాష్ట్రాలతో పోటీ పడేలా తీర్చిదిద్దాలని, 100 రోజుల్లోగా అన్ని పారిశ్రామిక విధానాలు తీసుకు రావాలని స్పష్టం చేశారు. ఈ నెల 16 న పారిశ్రామిక వేత్తలతో సమావేశం నిర్వహించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు.

ఈ నూతన పారిశ్రామిక విధానంపై సమీక్షలో ముఖ్య మంత్రి చంద్రబాబు ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నూతన పారిశ్రామిక విధానం రూపకల్పనలో నీతి ఆయోగ్ ఆలోచనలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సీఎం చెప్పారు. 15 శాతానికిపైగా వృద్ధి రేటు సాధనే లక్ష్యంగా నూతన పాలసీ ఉండేలా చర్యలు చేపట్టాలని నిర్దేశించారు.

త్వరలో అమల్లోకి తేనున్న నూతన 'పారిశ్రామికాభివృద్ధి విధానం 2024 --29' పై రూపొందించిన ముసాయిదాను మంత్రి టీజీ భరత్, అధికారులు సీఎం కు వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు చంద్రబాబు 2014-19 కాలంలో పరిశ్రమల ఏర్పాటు కోసం రాయితీలు, మౌలిక సదుపాయాల కల్పన, ఈజ్ ఆఫ్ డూయింగ్ వంటి అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మొదటిస్థానంలో ఉండేదని గుర్తు చేశారు.

**పరిశ్రమలు, పెట్టుబడుల ఆకర్షణకు చంద్రబాబు వ్యూహం- అధికారులకు స్పష్టమైన ఆదేశాలు - ముఖ్యమంత్రి చంద్రబాబు**

పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వంపై నమ్మకం కలిగేలా నూతన పారిశ్రామిక విధానం రూపకల్పన చేయాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం 53 శాతం ముడిసరకులు రాష్ట్రం నుంచి వెళ్తున్నాయన్న సీఎం వాటికి ఏవిధంగా వాల్యూ ఎడిషన్ ఇవ్వాలో చూడాలని సూచించారు. పీపీపీ, పీ-4 పద్ధతులను నూతన విధానంలో పొందుపర్చాలని స్పష్టం చేశారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుమతులు వేగవంతంగా ఇవ్వగలిగితే పరిశ్రమలు త్వరగా ఏర్పాటయ్యే అవకాశం ఉంటుందని సీఎం అన్నారు.

దేశంలో ఏ రాష్ట్రానికీ లేనట్లుగా 10 ఓడరేవులు, 10 విమానాశ్రయాలు, మెరుగైన రోడ్డు రవాణా సౌకర్యాలు, లాజిస్టిక్ సదుపాయాలు ఏపీలో పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని, ఇవి పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చే వారికి ఆకర్షణీయంగా ఉంటాయన్నారు. నదుల అనుసంధానం కూడా పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలాంశమన్నారు. వేగంగా, తక్కువ ఖర్చుతో పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు.

భారతదేశానికి కొత్తగా ఏ పరిశ్రమ వచ్చినా దానిని ఏపీకి తీసుకొచ్చేలా అందరూ పనిచేయాలని, గతంలో కర్ణాటకకు తరలివెళ్లిన హీరో మోటార్స్, తెలంగాణకు వెళ్లిపోయిన అపోలో టైర్స్ వంటి సంస్థలను ఏపీకి తిరిగి తీసుకొచ్చామని అధికారులకు గుర్తు చేశారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, ఆక్వా, ఆహారశుద్ధి వంటి రంగాల్లో పెద్ద ఎత్తున పరిశ్రమల స్థాపన జరిగేలా నూతన పారిశ్రామిక విధానం రూపకల్పన జరగాలని, ఈ నెల 16న పారిశ్రామికవేత్తలతో భేటీ కానున్నట్లు అధికారులకు తెలిపారు.. అలాగే ఈ నెల 23న మరల తిరిగి సమావేశమై, చర్చిద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**ఉభయ రాష్ట్రాల్లో ఆందోళన కలిగిస్తున్న సాగునీటి ప్రాజెక్టుల భద్రత**

తెలుగు రాష్ట్రాల్లో సాగునీటి ప్రాజెక్టుల భద్రత ప్రశ్నార్థకమైంది. ఉభయరాష్ట్రాల్లో నీటి ప్రాజెక్టుల వద్ద చోటు చేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. అసలు ఇరిగేషన్ ప్రాజెక్టుల వద్ద ఎలాంటి భద్రత



ఉండాలి? వాటి నాణ్యతను ఎవరు పరిశీలించాలి? వానాకాలంలో ప్రాజెక్టుల వద్ద ఎటువంటి పరిశీలనలు జరగాలి? ఇటీవల కొన్ని ప్రాజెక్టుల గేట్లు కొట్టుకుని పోవడం, విరిగి పోవడం, ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోవడం వంటి పరిణామాలు ఏం తెలియజేస్తున్నాయి? నీటి పారుదల శాఖ నిబంధనలు ఏం చెబుతున్నాయి? ఇప్పుడేం జరుగుతోంది? ఇకపై ఏం జరగాల్సి ఉంది? దిద్దుబాటు చర్యలు ఎలా తీసుకోవాలి? ప్రశ్నార్థకంగా మారిన నేటి పరిస్థితి.

తుంగభద్ర ప్రాజెక్టు 19వ గేటు కొట్టుకుపోయిన నేపథ్యంలో ఏపీలోని జలాశయాల భద్రతపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ నడుస్తోంది. మూడేళ్ల కిందట అన్నమయ్య జిల్లాలోని అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయిన విషాధ ఘటనను పలువురు గుర్తు చేసుకుంటున్నారు. 38 మందిని బలితీసుకున్న విషాద ఘటన అది. 2021 నవంబర్ 19న సంభవించిన భారీ వరదలకు తోడు వైఎస్సార్సీపీ నాయకుల స్వార్థపూరిత ఆలోచనలతో, అన్నమయ్య జలాశయం కొట్టుకుపోయాయి. ఘటన జరిగిన తర్వాత మూడేళ్ల పాటు వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు ఏర్పాటు చేయలేకపోయింది. పునరావాసం మాట దేవుడెరుగు ఇలాంటి పరిస్థితుల్లో జిల్లాలోని మరికొన్ని జలాశయాల పరిస్థితి కూడా అధ్వానంగా ఉంది.

జమ్మలమడుగు నియోజకవర్గంలో ని మైలవరం జలాశయం పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. జలాశయం ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతినడం, గేట్ల పై భాగం, వంతెన పూర్తిగా దెబ్బతిని ప్రమాదాలు జరుగుతున్న సందర్భాలు ఉన్నాయి. ఇదే కాకుండా బద్వేల్ నియోజకవర్గం లోని దిగువ సగిలేరు గేటు కొట్టుకుపోయి ఏళ్లు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. పులివెందుల నియోజకవర్గంలోని చిత్రావతి ప్రాజెక్టు స్పిల్ వే దెబ్బతింది. చాలావరకు కోతకు గురైంది. ప్రాజెక్టు నాణ్యత లోపం వల్ల ఎక్కడ చూసినా లీకేజీలు దర్శనమిస్తున్నాయి. కమలాపురం నియోజకవర్గంలోని సర్వరాయ సాగర్ ప్రాజెక్టు పరిస్థితి



మరింత ఘోరం. వర్షాకాలం అయితే సమీపంలోని గ్రామంలోకి నీళ్లు చేరుతున్నాయి. జిల్లాలో ఉన్న ప్రాజెక్టుల మరమ్మతులపై అప్పటి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని ప్రజాసంఘాలు మండిపడుతున్నాయి. గత ఐదేళ్లలో వీటికి ఎన్ని నిధులు కేటాయించారు వాటిలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాయి.

కొట్టుకుపోయిన తుంగభద్ర డ్యామ్ గేటు మరమ్మతులు ప్రారంభం

తుంగ భద్ర జలాశయంలో కొట్టుకుపోయిన గేటును బిగించేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. శనివారం రాత్రి జలాశయం వల్ల 19వ గేటు కొట్టుకుపోవడం వల్ల భారీగా నీరు వృధాగా పోతోందని, 60 టీఎంసీల నీరు ఖాళీ చేసిన తర్వాతే కొత్త గేటు ఏర్పాటు చేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

కర్ణాటకలోని హోస్పేట వద్ద కర్ణాటకతో పాటు తెలుగు రాష్ట్రాల ప్రయోజనాల కోసం 100 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించిన తుంగభద్ర జలాశయంలోని 19వ గేటు శనివారం రాత్రి కొట్టుకుపోయింది. ఎగువన కురిసిన వర్షాలకు కొద్దిరోజుల క్రితమే జలాశయంతో నిండిపోయింది. షిమోగలో వర్షాలకు డ్యామ్‌కు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ నుంచి వస్తున్న వరద పోటుకు శనివారం రాత్రి చైన్‌లింక్ తెగడంతో 19వ నెంబర్ గేటు కొట్టుకుపోయింది.

జలాశయం నుంచి లక్షల క్యూసెక్కుల నీరు వృధాగా పోతోంది. దీంతో మిగతా గేట్లపై భారం పడకుండా మొత్తం 8 గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కొట్టుకుపోయిన గేటు స్థానంలో కొత్తది ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. వరద ఎక్కువగా ఉండటంతో సహాయక చర్యలకు ఆటంకంగా కలుగుతోంది . తుంగభద్రలో జలాశయంలో ప్రస్తుతం నిల్వ ఉన్న నీటిలో 60 టీఎంసీలు

ఖాళీ చేసిన తర్వాతే గేట్లు బిగించే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఇందుకోసం రోజుకు 9 టీఎంసీల చొప్పున 60 టీఎంసీలు ఖాళీ చేయనున్నారు. ఆ తర్వాతే కొత్త గేటు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. గేటు మరమ్మతులు చేసే వరకు తుంగభద్ర నుంచి సుంకేసుల ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. నదీ పరివాహక ప్రాంతాలైన కర్నూలు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలను అప్రమత్తం చేశారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో అప్రమత్తమైన మంత్రులు

డ్యాం ను కర్ణాటక డిప్యూటీ సీఎం పరిశీలించారు. తుంగభద్ర కొట్టుకుపోవడం పై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్‌తో మాట్లాడి. లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. నీటిపారుదలశాఖ సెక్రెటరీని అడిగి, వివరాలు తెలుసుకుని,

చంద్రబాబు ఆదేశాలతో ఇంజినీర్ల బృందం, సెంట్రల్ డిజైన్ కమిషనర్ తుంగభద్ర జలాశయం వద్దకు వెళ్లారని మంత్రి రామానాయుడు తెలిపారు. కౌతాలం, కోస్గి, మంత్రాలయం, నందవరం ప్రాంతాల ప్రజలు అప్రమత్తం చేశామని చెప్పారు.

రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, కర్ణాటక సీఎం డీకే శివకుమార్ పరిశీలించి, కొట్టుకుపోయిన గేట్ గురించి ఆరా తీశారు. ఐదేళ్లుగా తుంగభద్ర డ్యామ్ నిర్వహణను గత ప్రభుత్వం గాలికొదిలేసింది. తుంగభద్ర డ్యామ్ నిర్వహణకు రాష్ట్ర వాటాగా 35 శాతం ప్రభుత్వమే భరించాల్సి ఉంటుంది. అయితే జగన్ సర్కార్ ఒక్క రూపాయి విడుదల చేయలేదు.

ఇంజినీర్లు, కార్మికులు వారం రోజులు శ్రమించి స్టాప్ లాగ్ గేట్ లను కొట్టుకుపోయిన గేట్ స్థానంలో అమర్చి కథను సుఖాంతం చేసారు.

## వరుసగా ఆరోసారి ఐఐటీ మద్రాస్ అగ్రస్థానం

దేశంలోని ఉత్తమ విద్యా సంస్థల జాబితా–2024 విడుదల కేంద్రం విడుదల చేసిన దేశంలోని ఉత్తమ విద్యా సంస్థల జాబితా–2024లో అత్యుత్తమ ఉన్నత విద్యా సంస్థగా ఐఐటీ మద్రాస్ నిలిచింది. ఈ విద్యా సంస్థ అగ్రస్థానంలో నిలవడం వరుసగా ఇది ఆరోసారి కావడం విశేషం. ఐఐఎస్సీ (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్) రెండో స్థానంలో నిలిచింది. ఆ తర్వాత స్థానాల్లో ఐఐటీ బాంబే, ఐఐటీ ఢిల్లీ నిలిచాయి. వివిధ విభాగాల్లో దేశంలోని ఉత్తమ విద్యాసంస్థల జాబితాను కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ సోమవారం విడుదల చేశారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) కింద రూపొందించిన ఈ జాబితాలో విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పరిశోధన సంస్థలు, ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, ఫార్మసీ, వైద్యం.. ఇలా పలు విభాగాలు ఉన్నాయి. ఇక ఫార్మసీ విభాగంలో హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ (ఎన్ఎస్ఐపీఈఆర్) రెండో స్థానంలో నిలిచింది. ఈ ఏడాది కొత్తగా ప్రవేశపెట్టిన స్టేట్ పబ్లిక్ యూనివర్సిటీ విభాగంలో ఉస్మానియా, ఆంధ్ర యూనివర్సిటీలకు వరుసగా ఆరు, ఏడు స్థానాలు దక్కాయి. న్యాయ విద్యలో నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా మూడో స్థానం, ఇంజినీరింగ్‌లో ఐఐటీ హైదరాబాద్ ఎనిమిదో స్థానంలో నిలిచాయి. ఎన్ఐఆర్ఎఫ్ 2024 ర్యాంకుల వివరాలు .. మొత్తంగా అన్ని ఉత్తమ విద్యా సంస్థల్లో టాప్‌లో ఐఐటీ మద్రాస్ నిలవగా, ఐఐఎస్సీ బెంగళూరు, ఐఐటీ బాంబే రెండు మూడు స్థానాల్లో ఉన్నాయి. టాప్–10లో ఏడు ఐఐటీలకు, ఐఐఎస్సీ బెంగళూరు, ఎయిమ్స్ ఢిల్లీ, జవహర్‌లాల్ నెహ్రూ యూ-

నివర్సిటీలకు చోటు దక్కాయి. యూనివర్సిటీల విభాగంలో చూస్తే.. ఐఐఎస్సీ బెంగళూరు, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, జామియా మిలియా ఇస్లామియా తొలి మూడు స్థానాలు దక్కించు కున్నాయి. ఇక కళాశాలల విభాగంలో ఢిల్లీలోని హిందూ కాలేజీ, మిరాండా కాలేజీ, సెయింట్ స్టీఫెన్ కాలేజీ టాప్–3 లో ఉన్నాయి. ఇంజినీరింగ్ విభాగంలో చూస్తే.. ఐఐటీ మద్రాస్ వరుసగా తొమ్మిదో సారి మొదటి స్థానం దక్కించుకుంది. ఐఐటీ ఢిల్లీ, ఐఐటీ బాంబే ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఐఐటీ హైదరాబాద్ ఎనిమిదో స్థానంలో ఉంది. మేనేజ్‌మెంట్ విభాగంలో ఐఐఎం అహ్మదాబాద్ తన తొలి స్థానాన్ని ఈసారీ నిలబెట్టుకుంది. రెండు, మూడు స్థానాల్లో ఐఐఎం బెంగళూరు, ఐఐఎం కోజికోడ్ నిలిచాయి. ఫార్మసీ విభాగంలో జామియా హమ్‌దర్ద్ (ఢిల్లీ) అగ్రస్థానం కైవసం చేసుకుంది. గతేడాది తొలి ర్యాంకులో ఉన్న హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఎన్ఐపీఈఆర్) ఈసారి రెండో స్థానానికి పడిపోయింది. బిట్స్ పిలానీ మూడో స్థానంలో నిలిచింది. వైద్య విద్య విభాగంలో ఢిల్లీలోని ఎయిమ్స్ టాప్‌లో నిలిచింది. చండీగఢ్‌లోని పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (పీజీఐఎంఈఆర్), వేలూరులోని క్రిస్టియన్ మెడికల్ కాలేజీ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. దంత వైద్య విద్య విభాగంలో మొదటి స్థానంలో చెన్నైలోని సవీత ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ టెక్నికల్ సైన్సెస్, రెండో స్థానంలో మణిపాల్ కాలేజ్ ఆఫ్ డెంటల్ సైన్సెస్, మూడో స్థానంలో ఢిల్లీలోని మౌలానా ఆజాద్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ నిలిచాయి. పరిశోధన సంస్థల విభాగంలో ఐఐఎస్సీ బెంగళూరు, ఐఐటీ మద్రాస్, ఐఐటీ ఢిల్లీ తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. వ్యవసాయ, అనుబంధ విభాగాల్లో ఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ తొలి స్థానంలో నిలిచింది. ఆ తర్వాతి స్థానాల్లో కర్నాటకలోని ఐసీఏఆర్, లూథియానాలోని పంజాబ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ ఉన్నాయి. ఆవిష్కరణల విభాగంలో ఐఐటీ బాంబే, ఐఐటీ మద్రాస్, ఐఐటీ హైదరాబాద్ తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. స్టేట్ పబ్లిక్ యూనివర్సిటీల విభాగంలో చెన్నైలోని అన్నా యూనివర్సిటీ మొదటి ర్యాంక్ సాధించగా, హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆరు, విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ ఏడు స్థానాలు దక్కించుకున్నాయి. న్యాయవిద్య విభాగంలో బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా వర్సిటీ, ఢిల్లీలోని నేషనల్ లా యూనివర్సిటీ, హైదరాబాద్‌లోని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ విభాగంలో ఐఐటీ రూర్కీ, ఐఐటీ ఖరగ్‌పూర్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలికట్ టాప్–3 ర్యాంకులు సాధించాయి. ఓపెన్ యూనివర్సిటీ విభాగంలో ఇగ్నోకి ప్రథమ స్థానం లభించగా, నేతాజీ సుభాష్ యూనివర్సిటీ కోల్‌కతా, బాబాసాహెబ్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ అహ్మదాబాద్ రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి.



# బంగ్లాదేశ్ లో తిరుగుబాటు



సైన్యం చేతిలో బంగ్లాదేశ్ పాలన.. హసీనా రాజీనామాతో యువత సంబరాలు బంగ్లాదేశ్ సైన్యం కంట్రోల్‌లోకి వెళ్లడంతో భారత్ అలెర్ట్ అయింది. బంగ్లాదేశ్‌లోని పరిస్థితులు, మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఢిల్లీలోని ప్రధాని మోదీ నివాసంలో భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ అయింది. ఈ సమావేశంలో కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్‌తోపాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బంగ్లాదేశ్‌లోని తాజా పరిస్థితులను విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ వివరించగా.. అక్కడ పరిణామాలపై లోతుగా చర్చించారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వ ఉద్యోగాల్లో స్వాతంత్ర్య సమరయోధుల రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కొన్ని నెలల క్రితం శాంతియుతంగా మొదలైన నిరసనలు.. ఊహించని పరిణామాలకు దారి తీశాయి. బంగ్లాదేశ్‌లో చెలరేగిన హింసాత్మక ఘటనలతో అక్కడి ప్రభుత్వం వణికిపోయింది. వందలాది మంది ప్రాణాలు కోల్పోవడంతో చివరికి దేశ ప్రధాని కూడా గద్దె దిగాల్సి వచ్చింది. 1971లో బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం కోసం పోరాడినవారి కుటుంబసభ్యులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 30 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ హసీనా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తీవ్ర దుమారం రేపింది. బంగ్లాదేశ్ ప్రభుత్వ నిర్ణయం ఆ దేశ ప్రధాని హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ పార్టీ మద్దతుదారులకే ప్రయోజనం చేకూరుస్తుందనే ఆరోపణలు వ్యక్తమయ్యాయి. అంతే.. రిజర్వేషన్లు రద్దు చేయాలనే డిమాండ్‌తో విద్యార్థులు రోడ్డెక్కారు. ఈ కల్లోల సమయంలో బంగ్లాదేశ్ కు నాయకత్వం వహించేది ఎవరు?



బంగ్లాదేశ్ : దేశంలో రాజకీయ సంక్షోభం నెలకొన్న నేపథ్యంలో బంగ్లాదేశ్ పరిస్థితులు చక్కదిద్ద గల నాయకుడు ఎవరనే విషయంలో చర్చ సాగుతోంది. ఈ కల్లోల సమయంలో దేశ నాయకత్వ బాధ్యతలు తీసుకోవడానికి సిద్ధమని నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మొహమ్మద్ యూనస్ సహా పలువురు బహిరంగంగా ప్రకటనలు చేస్తున్నారు.

సైన్యం చేతిలో బంగ్లాదేశ్ పాలన.. హసీనా రాజీనామాతో యువత సంబరాలు బంగ్లాదేశ్ సైన్యం కంట్రోల్‌లోకి వెళ్లడంతో భారత్ అలెర్ట్ అయింది. బంగ్లాదేశ్‌లోని పరిస్థితులు, మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఢిల్లీలోని ప్రధాని మోదీ నివాసంలో భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ అయింది. ఈ సమావేశంలో కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తోపాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బంగ్లాదేశ్‌లోని తాజా పరిస్థితులను విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ వివరించగా.. అక్కడి పరిణామాలపై లోతుగా చర్చించారు.

బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు కూడా 30శాతం రిజర్వేషన్లను 5శాతానికి కుదించాలని ఆదేశిస్తూ కీలక తీర్పు ఇవ్వడంతో హసీనా ప్రభుత్వం అలెర్ట్ అయింది. బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు ఆదేశాలను హసీనా ప్రభుత్వం కూడా అంగీకరించింది. దాంతో.. పరిస్థితులు సర్ధుకుంటాయని భావించినప్పటికీ.. ఆందోళనకారులు వెనక్కి తగ్గకపోవడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రధాని హసీనా రాజీనామా చేయాలనే డిమాండ్‌తో ప్రదర్శనలు చేయడంతో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఆ ఘర్షణలతో సుమారు 300మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. అంతటితో ఆగని నిరసనకారులు.. గత రెండు రోజుల్లో మరింత రెచ్చిపోయారు. బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని వీధుల్లోకి వేలాది తరలివచ్చి రచ్చ చేశారు. దుకాణాలు, బస్సులకు నిప్పు పెట్టడంతో బంగ్లాదేశ్ రగిలిపోయింది. ఢాకా వీధుల్లో నిరసనలు చేస్తూనే ప్రధాని హసీనా అధికార నివాసంలోకి ప్రవేశించి రణరంగం సృష్టించారు. పరిస్థితి చేయి దాటడంతో ప్రధాని పదవికి రాజీనామా చేసి.. దేశం విడిచి వెళ్లిపోయారు షసీనా. దీంతో.. బంగ్లాదేశ్ పాలన సైన్యం చేతుల్లోకి వెళ్లింది. మరోవైపు.. బంగ్లాదేశ్ సైన్యం కంట్రోల్‌లోకి వెళ్లడంతో భారత్ అలెర్ట్ అయింది. బంగ్లాదేశ్‌లోని పరిస్థితులు, మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఢిల్లీలోని ప్రధాని మోదీ నివాసంలో



భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ అయింది. ఈ సమావేశంలో కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్‌తోపాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బంగ్లాదేశ్‌లోని తాజా పరిస్థితులను విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ వివరించగా.. అక్కడి పరిణామాలపై లోతుగా చర్చించారు. అదే సమయంలో.. భారత్- బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కేంద్రం హైఅలర్ట్ ప్రకటించింది. సరిహద్దుల్లో బలగాలను అప్రమత్తం చేయడంతోపాటు.. భద్రతను కట్టుదిట్టం చేసింది. కూచ్‌బెహార్, పెట్రాపోల్ సరిహద్దుల్లో భద్రత పెంచింది. సరిహద్దుల దగ్గర భారీగా సైన్యాన్ని మోహరించి.. పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే.. భారత్‌లోని బంగ్లాదేశ్ ఎంబసీ దగ్గర భద్రత పెంచడంతోపాటు.. బంగ్లాదేశ్ హైకమిషన్ కార్యాలయం దగ్గర భద్రతను కట్టుదిట్టం చేశారు.

బంగ్లాదేశ్ బాధితులకు ఆశ్రయమిస్తాం, బెంగాల్ సీఎం మమతా సంచలన ప్రకటన

బంగ్లాదేశ్ అల్లర్లపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. బాధితులు బెంగాల్‌కి వస్తే ఆశ్రయమిస్తామని వెల్లడించారు. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్‌ల కోటాపై పెద్ద ఎత్తున అల్లర్లు జరుగుతున్నాయి. ఇప్పటికే వెయ్యి మందికి పైగా భారతీయ విద్యార్థులు ఇండియాకి తిరిగి వచ్చేశారు. ఇప్పట్లో అక్కడ పరిస్థితులు సద్దుమణిగేలా లేవు. ఈ క్రమంలోనే పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన ప్రకటన చేశారు. బంగ్లాదేశ్‌లో హింసకు అల్లాడిపోతున్న బాధితులు బెంగాల్‌లో ఆశ్రయం పొందేందుకు వస్తే ఆహ్వానిస్తామని వెల్లడించారు. వాళ్లు ఎప్పుడైనా బెంగాల్‌కి రావచ్చని స్పష్టం చేశారు. బంగ్లాదేశ్‌లో జరిగే అల్లర్లపై తాను ఏమీ మాట్లాడలేనని, కానీ ఎవరైనా నిస్సహాయ స్థితిలో బెంగాల్‌కి వస్తే మాత్రం కచ్చితంగా ఆశ్రయం ఇస్తామని ప్రకటించారు. కోల్‌కత్తాలో జరిగిన ఓ ర్యాలీలో ఈ వ్యాఖ్యలు చేశారు. "బంగ్లాదేశ్‌లోని అల్లర్లపై నేనేమీ మాట్లాడలేను. కేంద్ర ప్రభుత్వమే దాని గురించి మాట్లాడుతుంది. కానీ అక్కడి బాధితులు నిస్సహాయ స్థితిలో బెంగాల్ తలుపులు తడితే మాత్రం కచ్చితంగా ఆశ్రయమిస్తాం. పొరుగు దేశాలకు సాయం చేయాలని ఐక్యరాజ్య సమితి తీర్మానంలోనే ఉంది. అక్కడి అల్లర్లలో చిక్కుకున్న బెంగాల్ పౌరులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం" ■



# పారిస్ ఒలింపిక్స్



పారిస్ ఒలింపిక్స్ విశేషాలివే..
ఒలింపిక్స్.. ప్రపంచంలో అతి-పెద్ద క్రీడా మహా సంగ్రామం. వందల దేశాలు.. వేల మంది క్రీడాకారులు.. తమ ప్రతిభ-కు, కొన్నేళ్లుగా రేయింబవళ్లు పడ్డ శ్రమకు ఒక్క మెడల్ వస్తే చాలని ఎదురుచూసే క్రీడా వేదిక.
ఒలింపిక్స్.. ప్రపంచంలో అతిపె-ద్ద క్రీడా మహా సంగ్రామం. వందల దేశాలు.. వేల మంది క్రీడాకారు-లు.. తమ ప్రతిభకు, కొన్నేళ్లు-గా రేయింబవళ్లు పడ్డ శ్రమకు ఒక్క మెడల్ వస్తే చాలని ఎదు-రుచూసే క్రీడా వేదిక. గతేడాది టోక్యోలో జరగ్గా.. ఇప్పుడు పారిస్ ఒలింపిక్స్‌కు ఆతిథ్య-మిచ్చింది. అసలే పర్యాటకంగా పేరున్న అద్భుత నగరం ప్యారిస్. పైగా అతిపెద్ద క్రీడా సంభరం. ఇక చెప్పేదేముంది. ఎక్కడ చూసినా అథ్లెట్ల కోలాహలమే.
పారిస్ ఒలింపిక్స్ విశేషాలేంటి..?
అసలే చారిత్రక, రాచరిక వైభవంతో అలరారిన దేశం. ఓవైపు ఎత్తైన ఈఫిల్ టవర్.. మరోపక్క అందంగా కనిపించే సీన్ నది. ఈ రెండింటి నడుమ 2024 విశ్వ క్రీడా సంబరం. ఇక చెప్పేదేముంది.. పర్యాటక నగరంగా, అందమైన సిటీగా పేరున్న ప్యారిస్ ఈ ఒలింపిక్స్ కు వేదికయ్యింది. ప్రపంచవ్యాప్తంగా 200కు పైగా దేశాల నుంచి 10వేల మందికి పైగా అథ్లెట్లు సమరానికి సై అంటున్నారు. 17 రోజుల పాటు జరిగే ఈ ఒలింపిక్స్ ప్రారంభ వేడుక భారత కాలమానం ప్రకారం జులై 26 రాత్రి 11

గంటలకు ప్రారంభమై.. క్లోజింగ్ సెర్మనీ ఆగస్ట్ 11తో ముగిసింది.

ఓపెనింగ్ సెర్మనీ స్టేడియం బయట సీన్ నదీ తీరంలో నిర్వహించడం విశేషం. ఇలా స్టేడియం బయట ఆరంభ వేడుకలు జరగడం ఒలింపిక్స్ చరిత్రలోనే ఇదే తొలిసారి. చారిత్రక, రాచరిక వైభవాన్ని చాటేలా కొన్ని.. పర్యావరణానికి మేలు చేసేలా మరికొన్ని.. ప్రముఖ కట్టడాల సాక్షిగా అభిమానులను అలరించేవి ఇంకొన్ని.. ఇలా పారిస్ ఒలింపిక్స్ క్రీడల నిర్వహణ కోసం వేదికల్ని ప్రత్యేకంగా సిద్ధం చేసింది. 35 స్టేడియాలు, ప్రత్యేక వేదికలు ఈ విశ్వ క్రీడలకు ఆతిథ్యమిస్తున్నాయి. ఈ ఒలింపిక్స్ కోసం రెండు స్టేడియాలనే కొత్తగా నిర్మించారు. ఇందులో ఒకటి సెయింట్ డెనిస్‌లోని ఆక్వాటిక్ సెంటర్. ఇక్కడ ఆర్టిస్టిక్ స్విమ్మింగ్, డైవింగ్, వాటర్ పోలో క్రీడాంశాల్లో పోటీలు జరుగుతాయి. క్లైంబింగ్ కోసం లె బోర్గెట్ స్పోర్ట్ క్లైంబింగ్ వేదికను అందుబాటులోకి తెచ్చారు. మరోవైపు ఎగ్జిబిషన్ కేంద్రాన్ని ఆధునికీకరించి నార్త్ పారిస్ ఎరీనా క్రీడా వేదికగా మార్చారు. ఇక్కడ 9 హాళ్లు ఉన్నాయి.

ప్యారిస్ ఒలింపిక్స్ 2024లో భారత్ అథ్లెట్స్ పుంజుకుంటున్నారు. దీంతో పతకాల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. శుక్రవారం రాత్రి జరిగిన రెజ్లింగ్ 57కిలోల విభాగంలో అమన్ సెహ్రావత్ అదరగొట్టాడు. 13-5తో



దరియన్ టోయ్ క్రజ్ (ప్యూర్టో రికో)ను ఓడించి కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. దీంతో ఒలింపిక్స్ లో భారత్ పతకాల సంఖ్య ఆరుకు చేరుకుంది. ఈ ఒలింపిక్స్ లో ఇండియా తరపున పోటీపడిన ఏకైక పురుష రెజ్లర్ అమన్ కావడం విశేషం. సెమీస్ లో భంగపాటు ఎదురైనా.. కాంస్య పతక పోరులో ప్రత్యర్థిపై సాధికారిక విజయం సాధించాడు. కాంస్య పతకం గెలుచుకున్న అనంతరం అమన్ మాట్లాడుతూ.. నేను రెజ్లర్ ను కావాలని నా తల్లిందండ్రులు కోరుకున్నారు. వాళ్లకు ఒలింపిక్స్ గురించి తెలియదు. కానీ నన్నో విజేతగా చూడాలనుకున్నారు. నా పతకాన్ని మా అమ్మానాన్నలకు, దేశానికి అంకితమిస్తున్నాను అని అమన్ సెహ్రావత్ అన్నారు. రెజ్లింగ్ లో కాంస్య పతకం సాధించిన అమన్ సెహ్రావత్ సరికొత్త రికార్డును నెలకొల్పాడు. గతంలో బ్యాడ్మింటన్ స్టార్ ప్లేయర్ పీవీ సింధూ పేరిట ఉన్న రికార్డును బ్రేక్ చేశాడు. ఒలింపిక్స్ లో వ్యక్తిగత పతకం గెలిచిన అతి పిన్న వయస్సు కలిగిన భారత అథ్లెట్ గా అమన్ నిలిచాడు. 2016లో పీవీ సింధు రజతం గెలిచినప్పుడు ఆమెకు 21ఏళ్ల 1నె 14రోజులు. ప్రస్తుతం అమన్ వయస్సు 21ఏళ్ల





24 రోజులు. దీంతో పీవీ సింధూ నెలకొల్పిన రికార్డును అమన్ సెహ్రావత్ బ్రేక్ చేసినట్లయింది. ఒలింపిక్స్ పోటీల్లో భాగంగా రెజ్లింగ్ విభాగంలో 2008 నుంచి క్రమం తప్పకుండా భారత్ అథ్లె-ట్స్ పతకాలు సాధిస్తున్నారు. ఈ ఆనవాయితీని పారిస్ ఒలింపిక్స్ 2024లో అమన్ సెహ్రావత్ కొ-నసాగించాడు. 2008లో సుశీల్ కాంస్య పతకం నెగ్గగా, 2012లో రజతం గెలుచుకున్నాడు. అద-నంగా 2012లో యోగేశ్వర్ దత్ కాంస్యం గెలుచుకోగా.. 2016లో సాక్షి మాలిక్ కాంస్య పతకం గెలిచింది. 2020లో రవి దహియా రజతం గెలుచుకోగా.. 2020లో ఒలింపిక్స్ లోనే బజ్ రంగ్ కూడా కాంస్యం గెలుచుకుంది. తద్వారా ఆనవాయితీ కొనసాగు-తూ వస్తోంది. తాజాగా అమన్ సెహ్రావత్ రెజ్లింగ్ విభాగంలో కాంస్య పతకాన్ని కైవసం చేసు-కున్నాడు. వీరికంటే ముందు 1952లో కేడీ జాదవ్ రెజ్లింగ్ లో కాంస్య పతకం సాధించాడు.



# బ్రహ్మాఖండం



డా.పోచనపెద్ది వెంకట మురళీ కృష్ణ

వేదవ్యాస మహర్షి రచించిన అష్టాదశ పురాణాలలో స్కాంద పురాణం ఒకటి. ఎనభైఎనిమిది వేల ఒక వంద శ్లోకములతో కూడిన ఈ పురాణం పురాణాలలోకెల్లా అతి పెద్దది.
ఈ పురాణం మహేశ్వర, వైష్ణవ, బ్రహ్మ, కాశీ, అవంత్య, నగర మరియు ప్రభాస అనే ఏడు (7) ఖండాలుగా విభజింపబడింది. అందులో మూడవ భాగమైన 'బ్రహ్మ ఖండం' మూడు ఉపఖండాలుగా విభజింపబడింది.
ఇదివరలో మన చైతన్యం సంకల్పబలం పత్రికా పాఠకులకు 'కాశీ ఖండం' అందించిన ప్రముఖ రచయిత శ్రీ పోచనపెద్ది వేంకట మురళీకృష్ణ గారు ఇప్పుడు 'బ్రహ్మాఖండం' సమర్పిస్తున్నారు.
పాఠకులు ఈ పురాణ పఠన సదవకాశాన్ని వినియోగించుకుని ఆ పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగలరని ఆశిస్తున్నాము.

-ఎడిటర్

11వ అధ్యాయం.

సీతా సరస్సు

పాపనాశనంలో స్నానం చేసాక, సీతా సరస్సుకు చేరుకోవాలి .గంగాది తీర్థాలు, కాశి మొదలయిన క్షేత్రాలు, తమలో ఉన్న కల్మషాలు పోగొట్టుకోవడానికి ఇక్కడకు వచ్చి స్నానం చేస్తూ ఉంటాయి. ఈ తీర్థంలో స్నానం చేస్తే పంచపాతకాలు నశిస్తాయి. పూర్వం " కపాలాభరుణుడు" అనే రాక్షసుడు ఉండే వాడు. అతనికి " శవభక్షణుడు" అను మంత్రి ఉన్నాడు. కపాలాభరణుడు బ్రహ్మ వరాన్ని పొంది గర్వంతో ఇంద్ర భవనాన్ని ఆక్రమించి, స్వర్గ సుఖాలు అనుభవించాలనే కోరిక కలిగింది. మంత్రి అయిన శవబక్షణుని పిలిచి అమరావతిపై యుద్ధానికి తగిన ఏర్పాట్లు చేయమని ఆజ్ఞాపించాడు. కపాలాభరణుడు తన కుమారుని తీసుకొని యుద్ధానికి బయలు

దేరాడు. పర్వతాలను పిండి చేస్తూ, ఆకాశమంతా ధ్వని వ్యాపించగా, సింహ నాదం చేసుకుంటూ యుద్ధానికి అమరావతి చేరుకున్నారు.

దేవతలు ఆ శబ్దాన్ని విని రాక్షసుని ఎదిరించడానికి సిద్ధమయ్యారు. కపాలాభరునితో ఇంద్రుడు యుద్ధం చేస్తున్నాడు. యమునితో శవభక్షకుడు, వరుణితో కౌశికుడు, కుబేరునితో రుధి రాక్షుడు, అశ్వినులు అగ్నితో, వాయువుతో కపాలాక్షుని తమ్ములయిన మాంసప్రియుడు,మద్యసేని, క్రూరదృష్టి, భయావహుడు, అను వారు యుద్ధం చేస్తున్నారు. యముడు కాల దండుని కాలదండంతో సంహరించాడు. అతని పదకొండు అక్షౌహిణిల సైన్యాన్ని సంహరించాడు. కుబేరుడు కుంతముతో రుధిరాక్షుని సంహరించాడు. అశ్విని మొదలయినవారు.కపాలాభరుణి సోదరులను సంహరించారు. ఆవిషయం తెలుసుకొని కపాలాభరుణుడు కోపంతో ఇంద్రునిపై బాణాలు విసిరాడు. ఇంద్రుడు ఆబాణాలను మధ్యలోనే ఛేదించాడు. కపాలాభరణుడు శూలాన్ని తీసుకొని ఇంద్రునిపైకి విసిరాడు. ఇంద్రుడు ఆ శూలాన్ని శక్తి ఆయుధంతో ఛేదించాడు. కపాలా భరణుడు గదతో రొమ్ముమీద కొట్టాడు. ఆ దెబ్బకు ఇంద్రుడు మూర్ఛపోయాడు. బృహస్పతి మృతసంజీవినితో ఇంద్రుని బ్రతికించాడు.ఇంద్రుడు ఐరావతాన్ని ఎక్కి కపాలాభరణుని వజ్రాయుధంతో సంహరించాడు. రాక్షసుని మరణానికి అందరు ఆనందించారు. బ్రహ్మాత్యా పాతకం ఇంద్రుని వెంటాడుతోంది. ఇంద్రుడు నాలుగు దిక్కులకు పరుగు తీస్తున్నాడు. " అని సూతుడు చెప్పగానే, మహర్షులకు అనుమానం వచ్చి ఈవిధంగా అడిగారు." మహర్షీ!మరణించిన వాడు రాక్షసుడు కదా! అతడు బ్రహ్మ ఎలా అవుతాడు? " అని అడిగారు. వారి సందేహ నివృత్తి చేస్తూ సూతుడు ఈవిధంగా చెప్పాడు.

పూర్వం " త్రివక్రుడు" అనే రాక్షసుడు ఉండేవాడు.అతని భార్య "సుశీల". అక్కడే వనంలో " శుచి" అను మహాముని ఉండేవాడు. ఒకరోజున సుశీల చక్కగా అలంకరించుకొని శుచి ముని ఆశ్రమ ప్రాంతంలో తిరుగుతోంది. శుచి ఆమె సౌందర్యానికి మోహితుడు అయ్యాడు. ఆమెను సమీపించి " ఓ! లలనా! నీవు ఎవరి దానవు? ఇక్కడ ఎందుకు తిరుగు తున్నావు? " అని అడిగాడు. " మునీశ్వరా! నేను పూలకోసం ఇక్కడకు వచ్చాను. త్రివక్రుడు అను రాక్షసుని భార్యను. మాకు సంతానం లేదు. నీ అనుగ్రహంతో సంతాన భాగ్యాన్ని పొందమని నా భర్త చెప్పాడు. నాకు సంతానాన్ని ప్రసాదించమని " సుశీల ప్రార్థించింది.శుచి అనుగ్రహించి, ఆమెకు మగ సంతానాన్ని ప్రసాదించాడు. " నీకు కపాలాభరణుడు అను కుమారుడు జన్మిస్తాడు. వేయి సంవత్సరాలు తపస్సు చేసి, బ్రహ్మను మెప్పించు. నీ కుమారునికి ఇంద్రుని చేతిలో మరణం ఉంటుంది" అని చెప్పి శుచి అక్కడనుండి వెళ్ళిపోయాడు. ఈ విధంగా కపాలాభరణుడు బ్రాహ్మణుని అనుగ్రహం వలన జన్మించుటచే అతడు బ్రాహ్మణుడు అయ్యాడు. అందువలన ఇంద్రునికి బ్రహ్మ హత్యా పాపం వెంటాడుతోంది" అని సూతుడు చెప్పాడు. బ్రహ్మ హత్య వెంటాడగా ఇంద్రుడు బ్రహ్మను ఆశ్రయించాడు. " బ్రహ్మహత్య" పాపంనుండి విముక్తి కలిగించమని ప్రార్థించాడు. " ఇంద్రా! నీవు గంధ మాదన పర్వతానికి వెళ్ళు. అక్కడ సీతా సరస్సు ఉంది. రామునికి నమ్మకం కలిగించడానికి అగ్ని ప్రవేశం చేసి సీతాదేవి బయటకు వచ్చి, లోకరక్షణ కొరకు, ఒక సరస్సు ఏర్పాటు చేసింది. సీత స్వయంగా అక్కడ స్నానం చేసింది. ఇక్కడ స్నానం చేసిన వారు కోరిన కోరికలన్ని తీరుతాయి. ఇక్కడ స్నానం చేసి, దానాలు యజ్ఞాలు చేసినట్లయిన స్వర్గానికి వెడతారు. ఈ వృత్తాంతాన్ని విన్న వారు చదివిన వారు పరమ సుఖాలను పొందుతారు.

స్కాందపురాణంలోని, బ్రహ్మ ఖండంలోని, సేతు మహాత్మ్యంలో " సీతాసరస్సు" అను పదనొకండు అధ్యాయం సమాప్తం.

# పరమశివుని ద్వాదశ జ్యోతిర్లింగాలు



నాల్గవది `ఓంకారేశ్వర లింగం` ఓంకారేశ్వరం

డా॥కె.రామానందం

శ్లో॥ కావేరికానర్మదయో: పవిత్ర
సమాగమే సజ్జన తారణాయ।
సదైవ మాంధాతృపురే వసంతం
ఓంకారమీశం శివమేకమీడే॥



సజ్జనులను తరింప చేయడానికి కావేరి, నర్మదా నదుల సంగమ ప్రదేశంలో విలసిలుతున్న మాంధాతృపురంలో వెలసి ఉన్న ఓంకారేశ్వర మహాదేవుని కొనియాడుతున్నాను.

ఇరువైపులా వింధ్యపర్వతాలతో, నర్మదా, కావేరి నదుల మధ్య ఓంకార స్వరూపంలో ఉన్న ద్వీపమే 'ఓంకారేశ్వర్' అద్భుతమైన సహజ సౌందర్య పరిసరాలతో ఈ క్షేత్రం అలరాలుచున్నది. నది కొండ చుట్టూ ఉండడం వల్ల ఓంకారేశ్వర్ ఒక లంకలాగా ఉంటుంది. ఈ క్షేత్రంలో ఓంకారేశ్వరుడు, అమరేశ్వరుడు (పరమేశ్వరుడు) అని పిలవబడే రెండు వేర్వేరు శివలింగాలు ఒకే జ్యోతిర్లింగంగా భావించబడి పూజింపబడడం ఒక గొప్ప విశేషం. ఓంకార క్షేత్రములో 33 కోట్ల మంది దేవతలు ఉన్నారని ఇక్కడ 36 దివ్య తీర్థాలు, 226 గుప్త లింగాలు ఉన్నాయని ప్రతీతి. ఇక్కడ గల నర్మదా నదిలో శనగలు సమర్పిస్తే చింతలు మాయమవుతాయని విశ్వాసం. 11వ శతాబ్దంలో గజనీ మహమ్మద్ వల్ల ధ్వంసం కాబడి క్రమేణా అదృశ్యమైన ఈ దేవాలయాన్ని 18 వ శతాబ్దంలో రెండవ బాజీరావు పేష్వా తిరిగి చిర్కాల కొండ నిర్మించాడు.

పురాణ గాధ: ఒకసారి నారద మహాముని కర్ణాటకలోని గోకర్ణ క్షేత్రంలో మహాబలేశ్వరుని దర్శించి, వింధ్య పర్వతాల వద్దకు వెళతాడు. అప్పుడు

వింధ్య పర్వతం ఆ మహాముని-ని సత్కరించి "నాలో బంగారం మొదలైన విలువైన ఖనిజాలు అనేకం ఉన్నాయి. నేనుగాక ఇంకెవరైనా పర్వత సార్వభౌ-ముడు ఉన్నాడా?" అని ప్రశ్ని-స్తుంది. త్రిలోక సంచారి అయిన నారదుడు అందుకు జవాబు చెప్పక, ఒక నిట్టూర్పు విడుస్తా-డు. అందుకు వింధ్య పర్వతం "మునీంద్రా! మీ నిట్టూర్పు నా ఆధిపత్యాన్ని శంకిస్తున్నట్లుం-ది. మీ అభిప్రాయాన్ని తెలి-యజేయండి" అని వేడుకుం-టుంది. అందుకు నారదుడు "మేరు పర్వతం మహోన్నతమై దేవలోకం వరకు వ్యాపించి, ఇంద్రాది దేవతలకు విహార ప్ర-దేశమై ఉంది. ఆ మహాభాగ్యం నీకు లేదు కదా!" అని తన దారిన తాను వెళ్ళిపోతాడు` నారదుడు.

మేరు పర్వతం కంటే తాను గొప్ప పర్వతం కావాలనే కోరికతో, ఓంకార యంత్రాన్ని తయారు-చేసి, అందులో పార్థివ లింగాన్ని ప్రతిష్ఠించి, పరమేశ్వరుని అను-గ్రహం కొరకు నూరు నెలలు తపస్సు చేస్తుంది వింధ్య పర్వతం. అందుకు పరమేశ్వరుడు కరుణించి ప్రత్యక్షమై వింధ్యప-ర్వతాన్ని వరం కోరుకోమంటాడు.



అప్పుడా పర్వతం 'పరమేశ్వరా! దేవతా సార్వభౌముడైన నీవు నా శిఖరాగ్రాన సదా నివసించాలని నా ప్రార్థన' అంటుంది. అందుకు పరమేశ్వరుడు అంగీకరించి జ్యోతిర్లింగ రూపంలో వింధ్య పర్వతం మీద ఉద్భవిస్తాడు. ఓంకార యంత్రంలో ఉద్భవిం-చిన లింగం కనుక 'ఓంకారేశ్వ-రుడనే' పేరు పొందింది. పార్థివ లింగంలో వెలసిన లింగం 'అమ-రేశ్వరుడని' ప్రఖ్యాతి చెందింది.

ఈ క్షేత్రంలో అనేకమంది ఋషులు, సిద్ధులు తపస్సు చేసి తరించిన ఈ ప్రాంతమం-తా శివమయం, జ్యోతిర్మయం, చిన్మయం, ఆధ్యాత్మికానుభూ-తినీ, ఆహ్లాదాన్నీ, అపరిమిత-మైన మానసిక శాంతినీ కలిగించే ఈ పరిసరాలలో గడపడం ఒక మరుపురాని అనుభవం. ఇక్కడ ప్రకృతి సౌందర్యాన్ని పరమాత్మ వై-భవాన్ని చూసి తరించవలసిందే. పూర్వం సూర్యవంశానికి చెందిన మాంధాతరాజు ఇక్కడ తపస్సు చేసి శివుని అనుగ్రహానికి పాత్రు-డయ్యాడట. ఆదిశంకరాచార్యుల వారు, వారి గురువు గోవిందపా-దుల వారు ఇక్కడ కొంతకాలం తపస్సు చేశారని చెబుతారు.

ఓంకారేశ్వర క్షేత్రానికి, ఓంకారే-శ్వరం గ్రామంలోని బస్సులు ఆగే చోటు నుండి కాలినడకన నర్మదా నది బ్రిడ్జి దాటి ఉత్తర తీరాన



కొండపైన ఉన్న ఓంకారేశ్వర మందిరం చేరాలి. దారిలో మాంధాతరాజు గారి తండ్రి యవ్వనాశ్వుడు నిర్మించిన పంచముఖ గణేశ మందిరాన్ని దర్శించుకుని ముందుకు సాగితే అయిదు అంతస్థుల్లో ఓంకారేశ్వర మందిరాన్ని తిలకించవచ్చును. ఆలయ రెండవ అంతస్థులో స్వామివారు జ్యోతిర్లింగ రూపంలో విరాజిల్లుతున్నాడు. ఇచ్చట జ్యోతిర్లింగం సుమారు రెండు అడుగుల చదరంగంగా ఉన్న పానపట్టుపై కేవలం ఆరు అంగుళాల ఎత్తులో కొలువితీరి ఉన్నాడు. ఆలయంలో స్వామివారి వెనకవైపు గోడకు ఆనుకుని పార్వతిదేవి విగ్రహం కనిపిస్తుంది. ఈ జ్యోతిర్లింగం మధ్య ఒక చీలిక ఉంది. ఈ చీలిక అర్ధనారీశ్వతకు చిహ్నామంటారు. అంటే ఇందులో సగభాగం శివుడనీ, ఇంకొక సగభాగం పార్వతి అని అంటారు. లింగం క్రింద ఎప్పుడూ నర్మదా నది నీరు ఉంటుంది. లింగానికి అభిషేకం జరిగినప్పుడు ఆ జలం నర్మదానదిలో కలుస్తుంది. భక్తులందరూ ఓంకారేశ్వరుని తనివి తీరా దర్శించి తమ కోరికలను వినమ్రంగా విన్నవించుకుంటారు. ఈ మందిరం అత్యంత రమణీయమైన శిల్పకళలతో అలారాలుచున్నది. ఆలయంలో అనేక చిన్న మరియు పెద్ద గంటలు ఉన్నాయి. ఈ గంటల నాదంతో భక్తులు బయట ప్రపంచాన్ని మరిచి భగవంతునిపై లగ్నం చేయగలుగుతారు. ఓంకారేశ్వరమందిర పరిరక్షణ కమిటీ వారి ఆధ్వర్యంలో ఈ ఆలయ కార్యక్రమాలు నిర్వహించబడుచున్నాయి. నర్మదానది ఒకవైపున తీరంలో ఓంకారేశ్వర ఆలయం ఉండగా మరో ఒడ్డున అమరేశ్వర స్వామివారి ఆలయం ఉంది.

ఓంకారేశ్వర ఆలయ ప్రాంగణంలో వేదమాత, గాయత్రీ మాత, ద్వారకాధీశ, రామేశ్వరం, జలేశ్వర్, విశాలేశ్వర్, నవగ్రహేశ్వర, అన్నపూర్ణ ప్రతిమలు కూడా ఉన్నాయి. ఆలయం నుంచి బయటకు వచ్చే దారిలో నంది విగ్రహం ఉంది. నంది పక్కనే హనుమాన్ విగ్రహం కూడా ఉంది. ఇక్కడ గౌరీ సోమనాథ మందిరంలోని శివలింగం, భూత, భవిష్యత్ జన్మలను తెలియజేస్తుందం-

టారు. ఔరంగజేబు ఇక్కడకు వచ్చినప్పుడు తన గురించి అప్రియమైన విషయాలు తెలుసుకున్నాడట. అందుకే ఇక్కడ శివలింగాన్ని దగ్ధం చేశాడంటారు. ఈ గౌరీ సోమనాథ మందిరం సమీపంలోనే హనుమాన్ మందిరం, సీతా మందిరం ఉన్నాయి. సీతా మందిరంలో సీతామాత ప్రాచీన ప్రతిమను తిలకించవచ్చును.

ఓంకారేశ్వరంలో జైనుల పవిత్ర ప్రదేశం జైనతీర్థం ఉంది. దీన్నే సిద్ధకూటమని కూడా అంటారు. సిద్ధకూటం తిలకించుటకు ఓంకారేశ్వరంలో పడవ మీద ప్రయాణించాల్సి ఉంటుంది. ఈ పర్వత ప్రాంతంలో చాలామంది యోగులు నివసించి సిద్ధి చెందడం వల్ల ఈ ప్రాంతానికి సిద్ధకూటమి అని పేరు వచ్చింది. నర్మదా నదిలోని రాళ్లు శివలింగాన్ని పోలి ఉంటాయి. వీటితో శివలింగాలు చేస్తారు. నర్మదా నది పరీవాహక ప్రాంతాలలో విరివిగా లభించే శివలింగాలను నర్మదా బాణ లింగాలు అని పిలుస్తారు. ఇవి అత్యంత పవిత్రమైనవి. బాణాసురుడనే రాక్షసుడు శివుడి వర ప్రభావంతో బాణాలింగాకృతిని దాల్చాడని పురాణాలు చెబుతున్నాయి. నర్మదలో లభించే



బాణ లింగాలలో కొన్నింటిపై త్రినేత్రాలు, యజ్ఞోపవేత చిహ్నాలు కూడా ఉండడం విశేషం. మట్టి, స్పటికం, బంగారం, వెండి వంటి వాటితో చేసిన శివలింగాలను పూజించడం వలన కలిగే పుణ్యఫలం ఒక్క నర్మదా బాణలింగాన్ని పూజించడం వలన లభిస్తుందని చెబుతారు. తంజావూర్‌లో ఉన్న బృహదీశ్వరాలయంలోని స్వామివారి లింగం బాణాలింగమే. గంగాతీరంలో మరణించడం, గౌతమీ తీరంలో నివసించడం, రేవా అంటే నర్మదా తీరంలో తపస్సు చేయడం గొప్ప ఫలాలను అందిస్తాయని పురాణాలు పేర్కొన్నాయి.

ఇక ఇచ్చట నర్మదా నది శివుని శరీరం నుండి నర్మద ఆవిర్భవించింది. పూర్వం ఈ భూలోకమంతా తీవ్రక్షామ పరిస్థితులు ఏర్పడినప్పుడు మహర్షుల ప్రార్థనలను మన్నించి పరమశివుడు భూలోకం చేరి ఋక్షపర్వతం మీద ఆశీనుడై తపస్సు చేయసాగాడు. ఆ సమయం ఆయన శరీరం నుండి స్వేద బిందువులు రాలి భూమిపై పడ్డాయి. అదే నర్మదా నదిగా మారి ప్రవహించింది.

మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని అనుపూర్ జిల్లాలో అనుపూర్‌కు సుమారు 137 కిలోమీటర్ల దూరంలో ఉన్న వింధ్య పర్వతా శ్రేణుల తూర్పు భాగంలోని 'అమర్ కంటక్' లో నర్మద జన్మించింది. వింధ్య, సాత్పురా పర్వత శ్రేణుల నడుమ ఉండే లోయల గుండా పరవళ్ళు తొక్కి

మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలలో ప్రవహించి ఆ రాష్ట్రాలను సస్య-శ్యామలం చేసి 1312 కిలోమీ-టర్ల ప్రవహించి, గుజరాత్ లోని భరోచికి 30 కిలోమీటర్ల దూరంలో చాంబట్ వద్ద అరేబియా సము-ద్రంలో విలీనం అవుతున్నది. ఈ నది ప్రస్తావన మత్స్య, కూర్మ, స్కాంద పురాణాలలో, హరివంశం, శతపద బ్రాహ్మణం, రామాయణ, మహాభారతంలో ఉంది.

దేవ గురువైన బృహస్పతి వృషభ రాశిలో ప్రవేశించిన సమయంలో నర్మదా నదికి పుష్కరాలు జరుగు-తాయి. ఈ 2024సం॥లో నర్మదా నది పుష్కరములు మే 1 నుండి 12వ వరకు అంగరంగ వైభవంగా జరిగినవి. అనేక ధార్మిక సంస్థలు యాత్రికులకు వసతి భోజనం, సౌకర్యం ఏర్పాటు చేశారు. తెలుగు రాష్ట్ర ప్రజలు వేల సంఖ్యలో ఈ పుష్కరాలలో పాల్గొనుటకు ఓం-కారేశ్వర్ చేరి నదీ స్థానములు ఆచరించి, పితృతర్పణములు, దానధర్మాలు ఆచరించి తీర్థక్షేత్రా-లు దర్శించి పునీతులయినారు.

నర్మదా నది దక్షిణ తీరంలో బ్ర-హ్మపురి, విష్ణుపురి అనే క్షేత్రా-లు ఉన్నాయి. ఉత్తర తీరంలో శివపురి ఉన్నది. శివపురిలో-ని శివ మందిరమందు తెల్లని




శివుని విగ్రహం ఉంది. దక్షిణ తీరంలో ఉన్న బ్రహ్మపురిలో శి-వరాత్రి, కార్తీక పూర్ణిమ ఉత్స-వాలు, మేళాలు ఘనంగా ని-ర్వహిస్తారు. విష్ణుపురిలో అనేక విష్ణు దేవాలయాలు ఉన్నాయి.. ఇచ్చట 12 చేతుల చాముండేశ్వ-రి విగ్రహాన్ని భక్తులు తిలకిస్తారు. ఇక్కడ చూడవలసిన స్థలాల్లో కపిలధార ఒకటి ఈ ప్రాంతమం-దు ఒక బ్రహ్మ రాక్షసుడు తపస్సు చేసుకుంటున్న మునులను భాదిస్తుంటే వారందరూ పర-మశివుని ప్రార్థించగా, ఆయన తన త్రిశూలంతో బ్రహ్మ రాక్షసుని హతమార్చి త్రిశూలాన్ని నర్మదా నది వైపు విసిరాడట. అది నేలకు తాకిన చోట నుండి జలధార ఏర్పడిరది. ఆ జలధార నర్మదలో కలుస్తుంది. దానిని కపిలధార అంటారు.

మమలేశ్వరాలయం:

ఈ ఓంకారేశ్వర క్షేత్రంలో 33 కోట్ల దేవతలున్నారని, 36 తీర్థాలు, 226 గుప్త లింగాలు ఉన్నాయని అంటారు. ఓంకారేశ్వర మందిరాన్ని సందర్శించిన తర్వాత నర్మదా నదికి కుడివైపున ఉన్న మమలేశ్వర దేవాలయానికి భక్తులు పడవలలో నర్మదా నది దాటి వెళతారు. ఇక్కడి శివలింగం ఓంకారేశ్వర లింగం కంటే పెద్దది. ఇక్కడ ఉన్న పూజారులు భక్తుల పక్షాన పూజలు, అభిషేకాలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేస్తారు. మమలేశ్వర మందిరం ఐదు అంతస్థుల భవనం. ప్రతి అంతస్థులోనూ శివలింగం ఉంది. ఇక్కడ నిత్యం పిండితో తయారుచేసిన 1008 లింగాలను అర్చిస్తారు.

ఓంకారేశ్వర్ మందిరాన్ని చూచుటకు వచ్చిన భక్తులు ఇచ్చట చూడతగిన స్థలాలను పడవలలో ప్రయాణించి తిలకిస్తారు. సుమారు 2 నుండి 3 గంటలు పడుతుంది. ఇక్కడ కావేరి, నర్మదా నదుల సంగమం పవిత్రమైంది. పితృదేవతలకు ఇక్కడ తిల తర్పణాలు వదులుతారు. ఓంకారేశ్వర నదీ ప్రాంతం ఎత్తయిన కొండలు, పర్యావరణం ధార్మిక చింతనకు ప్రోత్సహిస్తుంది. అందరికి మనశ్శాంతిని కలిగిస్తుంది. ఇక్కడి మనోరంజక



దృశ్యాలు, సుందర, ఆనందకర పరిసరాలు పర్యాటకులకు దివ్యానుభూతిని కలిగిస్తాయి. ఇక్కడి సుందర పవిత్ర వాతావరణం ఆధ్యాత్మిక చింతనకు, ధ్యానానికి అనుకూలంగా ఉంటుంది. ఆధ్యాత్మిక సంతృప్తిని కలిగిస్తుంది. కర్కాటక రాశి వారికి ఓంకారేశ్వర లింగం పూజనీయ జ్యోతిర్లింగం. ఈ రాశి చంద్రునికి స్వగృహం` ఓంకారేశ్వర జ్యోతిర్లింగ దర్శనం. రోజు "కావేరికా నర్మదయో...... ఓంకారమీశం శివమేకమీడే" అనే శ్లోకం పఠించడం, జన్మ నక్షత్రం ఉన్న రోజున ఓంకార బీజాక్షరం జపించడం శుభకరం.

ఓంకారేశ్వర గ్రామంలో ప్రభుత్వ 'యాత్రి నివాస్' అతిథి గృహం, దేవాలయ కమిటీ వారి 'హోల్కార్ అతిథి గృహం' ఉన్నాయి. హోటళ్ళు చాలా తక్కువగా ఉన్నాయి. ఉజ్జయినీ క్షేత్రాన్ని చూచుటకు వచ్చిన భక్తులు రోజు ఉదయం 7 గం॥ల లోపులో ఏర్పాటు చేసిన ఒకటి, రెండు బస్సులలో బయలుదేరుతారు. సాయంత్రానికి తిరిగి ఉజ్జయినికి రావచ్చు.

చూడవలసిన ప్రదేశములు

1. అమరేశ్వరం: ఓంకారేశ్వర్ మందిరం నుండి పడవలో నర్మదా (రేవా) నదిని దాటి వెళితే అమరేశ్వర దేవాలయ దర్శనమిస్తుంది. ఈ ఆలయం ఓంకారేశ్వరాలయం కంటే ఆధునికంగా ఉంటుంది. ఇది అయిదు అంతస్థుల భవనం. ప్రతి అంతస్థులోనూ శివలింగం ఉంటుంది. ఇక్కడ ప్రతిరోజు



పిండితో తయారుచేసిన 1008 శివలింగాలను పూజ చేస్తారు.

2. సంగమం: ఇక్కడ ఉన్న కావేరి, నర్మదా నదుల సంగమాన్ని స్వర్గానికి ద్వారంగా చెబుతారు. ఇచ్చట చేసే స్నాన, ధ్యాన, పూజా ఫలితాలు అశ్వమేధ యాగ ఫలితాల కంటే గొప్పదని అంటారు. ఇచ్చట భక్తులు తమ పితృదేవతలకు తిలతర్పణాలు వదిలి పెడతారు.

3. గౌరీ సోమనాథ మందిరం: ఈ మందిరంలోని శివలింగం వద్ద ఔరంగజేబు తన ఆప్రియమైన విషయాలు, తన భూత, భవిష్యత్తు జన్మల గురించి తెలుసుకున్నాడట. అందువల్ల కోపంతో శివలింగాన్ని నాశనం చేశాడట. ఈ లింగం తర్వాత కాలంలో తిరిగి పునర్మింపబడినది. ఈ శివలింగం భూత, భవిష్యత్తు జన్మలను తెలియ వస్తుందని అంటారు.

4. సిద్ధి కూటమి: ఈ పర్వత కాలంలో అనేకమంది యోగులు సిద్ధి పొందడం వల్ల ఆ ప్రాంతానికి సిద్ధి కూటమి అనే పేరు వచ్చింది. ఇక్కడ జైనతీర్థం ఉంది. ఈ ప్రదేశం జైనులకు పవిత్రమైన స్థలము.

5. బ్రహ్మపురి, విష్ణుపురి: నర్మదా దేవి దక్షిణ తీరంలో బ్రహ్మపురి, విష్ణుపురి ప్రాంతాలు ఉన్నాయి. బ్రహ్మపురిలో మహాశివరాత్రి, కార్తీక పౌర్ణమి మొదలైన పర్వదినాలలో ఉత్సవాలు నిర్వహిస్తారు. విష్ణుపురిలో వరాహ రూపంలోని విష్ణుమూర్తితో పాటు 24 పెద్ద విష్ణు విగ్రహాలు ఉన్నాయి. 12 చేతులు కల చాముండేశ్వరి దేవి విగ్రహం ఇచ్చట ఉన్నది.

6. శివపురి: నర్మదా నదికి ఉత్తర



తీరాన శివపురి ఉంది. ఇచ్చట ఒక ఎత్తైన శివ మందిరం. మందిరంలో అద్భుతమైన తెల్లని శివుని విగ్రహం కలదు.

7. కపిలధార: బ్రహ్మపురి, విష్ణుపురి అని పిలవబడే రెండు కొండల నడుమ ప్రవహించే జలధార. ఈ కపిలధార నదిలో కలుస్తుంది. పూర్వం ఇక్కడ తపస్సు చేసుకుంటున్న మనుషులను హింసిస్తున్న బ్రహ్మ రాక్షసుని శివుడు తన త్రిశూలంతో సంహరించి ఆ త్రిశూలాన్ని నర్మదా నది వైపు విసిరాడట. ఆ త్రిశూలం నేలను తాకిన చోట నుండి ఒక ధార ఉద్భవించింది. అదే కపిలధార. ఈ కపిలధారలో స్నానం చేస్తే సర్వరోగాలు పోతాయి.

ముగింపు ఓంకారేశ్వరుని భక్తితో కొలిస్తే జీవించినంత కాలం సకల సంపదలు, ఆయురారోగ్యాలు కలుగుతాయి. ఇరువైపులా వింధ్యా పర్వతాలు మధ్యలో నర్మదా, కావేరీ నదులు. ఆ ప్రాంతానికి ఎంతో ప్రకృతి సిద్ధమైన సౌందర్యాన్ని చేకూరుస్తున్నాయి. ఇక్కడి సుందర, పవిత్ర వాతావరణం ధ్యానానికి, ప్రశాంతతకు అనుకూలంగా ఉంటుంది. ఈ క్షేత్ర దర్శనం మానసిక, ఆధ్యాత్మిక సంతృప్తిని కలిగిస్తుంది.

ఓంకార క్షేత్రం మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నది. ఉజ్జయిని నుండి 140 కిలోమీటర్ల దూరంలోని ఇండోర్ నుండి 77 కిలోమీటర్ల దూరంలో ఉంది.

హైదరాబాద్ నగరం కాచిగూడ రైల్వే స్టేషన్ నుండి జైపూర్ వెళ్ళే రైలు 'ఓంకారేశ్వర్' రోడ్డు మీదగా వెళుతుంది.

ఓం నమశ్శివాయ

# సంభాషణ సంస్కృతం



దుర్గాప్రసాదరావు

### సంభాషణ సంస్కృతం -11

**Unit-1** एव = **మాత్రమే only, exactly,**

**కొన్ని ఉదాహరణలు :**

.

अहं क्षीरम् एव पिबामि काफीं न पिबामि = **నేను పాలు మాత్రమే త్రాగుతాను కాఫీ త్రాగను . I drink milk only I don't drink coffee.**

स: एव गच्छति सा न गच्छति= **అతడు మాత్రమే వెళ్ళును/చున్నాడు ఆమె వెళ్ళదు/వెళ్ళుటలేదు . He alone is going she is not going.**

धर्म: एव रक्षति न अन्य: = **ధర్మమే రక్షించును వేరేది రక్షించదు. Dharma alone protects nothing else.**

इदं पुस्तकं गोविन्दस्य एव न अन्यस्य = **ఈ పుస్తకం గోవిందునిదే మరెవరిదీ కాదు . This book belongs to Govinda only but not to anybody else**

मम लेखनी गृहे एव अस्ति अन्यत्र नास्ति= **My pen is in my house only nowhere else.**

भवान् ग्रन्थालये एव तिष्ठतु अन्यत्र मा गच्छतु = **మీరు లైబ్రేరి లోనే ఉండండి ఇంక ఎక్కడికి వెళ్ళవద్దు . You stay in the library only do not go anywhere**

दोष: मम एव न भवत: = **తప్పు నాదే మీది కాదు The fault is mine not yours.**

**Unit-2.** इति **అని This much / thus /end / conclusion**

**Note:- మనం ఇతరుల మాటలను, వాక్యాలను , సిద్ధాంతాలను వివరిస్తున్నప్పుడు ఈ పదం వాడతాము . The word** इति **is normally used when the actual words of a speaker are quoted.**

**Some examples:**

" सत्यमेव जयते " इति वेद: वदति || **"సత్యమే జయించును" అని వేదము పలుకు చున్నది .**

“ भवान् श्रद्धया पठतु ” इति अध्यापकः उक्तवान् “నీవు శ్రద్ధగా చదువుము” అని మా టిచరు గారు అన్నారు .॥

“योगक्षेमं वहाम्यहम् ” इति श्रीकृष्णः उक्तवान् ‘యోగక్షేమం వహామ్యహం’ అని కృష్ణుడు పలికెను .॥

“**Freedom is my birth right**” इति बालगङ्गाधरतिलक् महोदयः उक्तवान् **స్వాతంత్ర్యం నా జన్మ హక్కు అని బాలగంగాధర తిలక్ చాటుకొనెను .**

“ **Do or die**” इति महात्मा गान्धी महोदयः घोषितवान् ॥ ‘**సాధించండి లేదా చావండి” అని గాంధి మహాత్ముడు ఘోషించెను.**

“ अद्य भोजनं माऽस्तु ” इति वैद्यः उक्तवान् “ఈ రోజు భోజనం చేయవద్దు” అని వైద్యుడు చెప్పెను .

“ अहं क्षीरम् एव पिबामि ” इत्यहमुक्तवान् ॥ “ నేను పాలు మాత్రమే త్రాగుదును” అని నేను అన్నాను .

“ वैद्यो नारायणो हरिः ” इति भवान् यद्वदति तत्सत्यमेव “వైద్యో నారాయణో హరి:” అని నువ్వు చెప్పిన మాట సత్యమే .

**Unit-3** अस्मि = **I am**

**Some examples:**

अहं अध्यापकः अस्मि = **నేను ఉపాధ్యాయుడను I am a teacher**

अहं गायकः अस्मि = **నేను గాయకుడను I am a singer**

अहं नर्तकी अस्मि = **నేను నర్తకిని I am a dancer**

अहं वित्तकोशे अधिकारी अस्मि = **నేను బ్యాంకు మేనేజరును I am a bank officer.**

अहं देशभक्तः अस्मि = **నేను దేశభక్తుడను I am a patriot**

**Unit-4** यदि---तर्हि = **If ... Then, whether, provided etc**

**కొన్ని ఉదాహరణలు**

यदि बुभुक्षा अस्ति तर्हि अन्नं खादतु = **ఆకలి ఉన్నచో అన్నం తినుము . If you are hungry then you eat food.**

यदि समयः अस्ति तर्हि मम गृहं आगच्छतु= **సమయం ఉన్నచో మా ఇంటికి రమ్ము If you have time then come to my house.**

यदि पुस्तकस्य मूल्यं स्वल्पम् अस्ति तर्हि क्रेष्यामि = **పుస్తకం వెల తక్కువగా ఉన్నచో నేను కొంటాను. If the price of the book is low then I shall purchase**

यदि धनं नास्ति तर्हि अन्नं ददातु =డబ్బు లేనిచో అన్నం పెట్టుము **If you don't have money then give me food.**

**Unit – 5** यथा —तथा **ఏవిధంగానో – ఆవిధంగా**

यथा **(In the manner which ) —**तथा **(In a suitable way) according to; in any way; in what ever manner; however; according as; to what ever extent**

**కొన్ని ఉదాహరణలు**

यथा राजा तथा प्रजा: =**రాజు ఏవిధంగా ఉంటాడో ప్రజలు కూడ అదే విధంగా ఉంటారు . The people are like the king.**

राजकीयनायक: यथा वदति तथा न करोति =**రాజకీయనాయకుడు ఏ విధంగా చెబుతాడో ఆ విధంగా చెయ్యడు. A politician does not act as he speaks or promises.**

यथा दीप: तथा प्रकाश: =**దీపాన్ని బట్టి వెలుతురు ఉంటుంది . The light is according to the lamp.**

मम मित्रं यथा मधुरं गायति तथा अहं न गायामि =**నా మిత్రుడు ఎంత మధురంగా పాడునో అంత మధురంగా నేను పాడలేను . I can not sing as sweetly as my friend sings.**

स: यथा मातृभाषां वेगेन वदति तथा एव अन्यभाषामपि वदति =**అతడు మాతృభాష ఎంత వేగంగా మాట్లాడునో మిగిలిన భాషలు కూడ అండ వేగంగానే మాట్లాడతాడు . He speaks other-tongue also fluently as he speaks fluently his mother-tongue.**

**SANSKRIT SLOKA-11**

**కంఠస్థం చెయ్యండి**

श्वा यदि दंशति मनुजान् न ते जना: तं प्रतिदशन्ति

यद्याक्रोशति नीच: सज्जन: तं न वदति किञ्चित्

**If a dog bites human beings, they will not in turn bite the dog. Similarly, if a man of low profile cried at a good person, the good person will never speak any thing against him in retaliation.**

**శ్వా యది దంశతి మనుజాన్ న తే జనా: తం ప్రతిదశంతి**
**యద్యాక్రోశతి నీచ: సజ్జన: తం న వదతి కించిత్**
**కుక్క ఒకవేళ మనుషులను కరిస్తే వాళ్ళు తిరిగి కుక్కను కరవరు. దుష్టులు ఒకవేళ సజ్జనులను నిందిస్తే సజ్జనులు అతనినేమి అనరు .**

# జాతిపితకు పుష్పాంజలి ఘటించిన రేవంత్ రెడ్డి



డాలస్, టెక్సాస్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత రెడ్డి, ఐ.టి శాఖామంత్రి దుద్దిళ్ళ శ్రీధరబాబు, రహదారులు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అమెరికా దేశంలోనే అతి పెద్దదైన డాలస్ నరంలో నెలకొనిఉన్న మహాత్మాగాంధీ స్మారకస్థలిని బుధవారం సందర్శించి జాతిపితకు పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. అమెరికా పర్యటనలో ఉన్న ఈ నాయకులతో పాటు ఇండియన్ కాన్సల్ జనరల్ డి.సి మంజునాథ్ కూడా మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. ప్రసాద్ తోటకూర "ముఖ్యమంత్రి రేవంతరెడ్డిబృందానికిగాంధీస్మారకస్థలి నిర్మాణ వివరాలాను తెలియజేస్తూ - 2014 అక్టోబర్ 2 న ఈ స్మారకాన్ని నిర్మించామని, విజయవాడకు చెందిన శిల్పి బుర్రా వరప్రసాద్ జీవం ఉట్టిపడేటట్లుగా ఈ విగ్రహాన్ని తీర్చిదిద్దారని, 18 ఎకరాల సువిశాలమైన ఉద్యానవనంలో ఈ గాంధీ స్మారకస్థలిని ఏర్పాటు చేసుకోవడానికి అనుమతినిచ్చిన ఇర్వింగ్ నగర అధికారులకు, సహకరించిన వేలాదిమంది ప్రవాస భారతీయులకు, కార్యవర్గ సభ్యులకు, ఎన్నో తీరికలేని పనులతో సతమతమవుతూ కూడా వీలుచూసుకుని ఈ మహాత్మాగాంధీ స్మారకస్థలిని సందర్శించడానికి ప్రత్యేకంగా విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత రెడ్డి, మంత్రివర్యులు శ్రీధరబాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు ఈ మహాత్మాగాంధీ స్మారకస్థలి 10 వ వార్షికోత్సవంజరుపుకుంటున్నఈ శుభతరుణంలో హార్దిక కృతజ్ఞతలు అన్నారు".

ప్రవాస తెలుగువారి తరపున డా. ప్రసాద్ తోటకూర ముఖ్యమంత్రి రేవంత రెడ్డికి ఒక వినతిపత్రాన్ని అందజేశారు. అందులో ఈ క్రింది విషయాలను పొందుపరచారు.

ప్రపంచంఅంతటా యుద్ధ వాతావరణం కమ్ముకుంటున్న ఈ సమయంలో మహాత్మాగాంధీ సిద్ధాంతాలైన శాంతి, సహనం, పరస్పర అవగాహన, గౌరవం లాంటి అంశాలను విద్యార్థులకు పాఠ్యప్రణాళికలో చేర్చి చిన్నపటినుండే నేర్పాలి.

'ప్రజలభాషే పాలకులభాష' కావాలి. మాతృభాష పరిరక్షణ, పరివ్యాప్తికై ప్రభుత్వ కార్యాలయాలమీద పేర్లు, కార్యాలయాలలో ఉండే నామఫలకాలు, ప్రజా ప్రతినిధుల పేర్లు, హోదా, తిరిగే ప్రభుత్వ వాహనాలమీద, శంకుస్థాపన ఫలకాలు అన్నీ తెలుగులోనేఉండాలని, ఆంగ్లంలో ఉండవలసిన అవసరంఉంటే విధిగా మొదట

తెలుగులో వ్రాసి, దాని క్రింది-వరుసలో ఆంగ్లంలోను, ఇతర భాషలలోను వ్రాయాలి. ప్రభుత్వ ఉత్తర్వులన్నీ ఆంగ్లంతో పాటు, తెలుగులో తర్జుమాచేసిన ప్రతులను కూడా కార్యాలయాలలో, వెబ్ సైట్లలోను, ప్రజలకు అందుబాటులో ఉంచాలి

కనీసం ప్రాధమికస్థాయి వరకైనా మాతృభాషలో విద్యాభోదన జరగాలి, మాతృభాషలో విద్యాబోధన మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు. అదే సందర్భంలో ఆంగ్ల భాషకున్న ప్రాధాన్యతను విస్మరించలేమని, ఆంగ్లం బాగా నేర్పగల్గిన ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులను ఆంగ్లభాషలో నిష్ణాతులుగా తయారుచెయ్యాలి.

తెలుగు మాధ్యమంలో చదువుకున్న వారికి ప్రభుత్వ ఉద్యోగాలలో కొంత శాతం మేరకు వెసులుబాటు కల్పించి ప్రోత్సహించాలి.

వివిధ రంగాలలో సుదీర్ఘకాలం పనిచేసి, విశేషానుభవం గడించి, విశ్రాంతజీవితంగడుపుతున్నవారి మేధోసంపత్తిని ప్రభుత్వం ఎంతగానైనా ఉపయోగించుకోవచ్చును.

తెలుగుభాష,సాహిత్యవికాసాల కోసం, సంగీత, నాటక, నాట్య, కళల ప్రోత్సాహం కోసం వేర్వేరుగా కేబినెట్ స్థాయితో సమానమైన స్వయం ప్రతిపత్తి కల్గిన అకాడమీలను నెలకొల్పి, అవసరమైన



నిధులను సమకూర్చి, సమర్ధులైనవారికి ఆ బాధ్యతలను అప్పగిస్తే సత్ఫలితాలు కలుగుతాయి.

విదేశాలలో స్థిరపడిన విద్యా, వైద్య, శాస్త్ర, సాంకేతిక, పారిశ్రామిక రంగాలలో విశేష ప్రగతి సాధించిన అనేకమంది మేధావులు అనునిత్యం మాతృదేశం సందర్శిస్తూనే ఉంటారు. వారిలో అనేకమంది వారి పర్యటనలలో భాగంగా వారి విజ్ఞాన్ని మాతృదేశంలో ఆయా రంగాల ప్రముఖులతో ముఖ్యంగా యువతతో పంచుకోవడానికి సిద్ధంగానే ఉంటారు.తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం చేయవలసినందల్లా వారి పర్యటన తేదీలను తెలుసుకుని, కాలానుగుణమైన ప్రణాళికతో వారి ఉపన్యాసాలకు అనువైన వాతావరణం కల్పించదమే.

తెలంగాణ రాష్ట్రంలోని సంగీత, సాహిత్య, నాట్య, కళారంగాలలోని ప్రముఖులను కొంతమందిని రాష్ట్రప్రభుత్వం ఎంపికచేసి ప్రభుత్వం తరపున అమెరికాలాంటి విదేశాలకు తరచూ పంపడంవల్ల, ఆయా కళాకారుల ప్రదర్శనలవల్ల విదేశాలలోని భావితరాలకు తెలుగు సంస్కృతి, సంప్రదాయ, వారసత్వ వైభవాన్ని తెలియచెప్పినట్లవుతుంది.

రాష్ట్రప్రభుత్వం ఎంపికచేసి పంపిన కళాకారులకు తగిన వసతిసౌకర్యాలు కల్పించి, వారితో కళాప్రదర్శనలు ఏర్పాటుచేయడానికి అనేక స్థానిక, జాతీయ తెలుగు సంస్థలు ఎల్లప్పుడూ సంసిద్ధంగానే ఉంటాయన్నారు. మహాత్మాగాంధీ స్మారకస్థలిని సందర్శించడానికి విచ్చేసిన ముఖ్యమంత్రి బృందానికి స్వాగతం పలకడానికి మహాత్మాగాంధీ మెమోరియల్ బోర్డు సభ్యులు రావు కల్వల, సుష్మా మల్హోత్రా, కమల్ కౌశల్, మురళీ వెన్నం, రాజీవ్ కామత్, బి.ఎన్ రావు, వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు, వందలాది ప్రవాస భారతీయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# సూరేకాంతం



సూరేకాంతం భర్తపేరు చెప్పడం అనవసరమంటే ఆమె దాష్టీకం ఆ యింట్లో ఎంతగా ఉంటుందో ఊహించుకోవచ్చు. సూరేకాంతం భర్త విద్యాధికుడనీ, చాలా పెద్ద ఆఫీసరనీ, ఆయనంటే ఆఫీసులో అందరూ గజగజ-లాడుతారనీ కూడా చెబ్తే, అయి-దోతరగతి వరకూ చదువుకొన్న సూరేకాంతం ఎంతటి ఘనురాలో చెప్పడం కూడా అనవసరమే! అలాగని ఆమె క్రూరురాలా అంటే కాదు. క్రమశిక్షణకు మారుపేరం-తే. ఆవిడకి ఇద్దరు కొడుకులు, తర్వాత కూతురు. ఇటు కోడళ్లూ, అటు కొత్త అల్లుడూ సూరేకాంతం అంటే భయభ-క్తులతో మెలుగుతూ ఉంటారు.

కూతురు లక్ష్మీకాంతం వివాహమై అత్తింటికి వెళ్ళి తన తల్లి సూరేకాంతంలా ప్రవర్తిం-చబోయి భర్త నారాయణ చేత హితోపదేశం పొందింది."నేను కొత్తల్లుణ్ణైనా మీ అమ్మగారంటే గౌరవంగా చూశాను తప్ప భయ-పడికాదు. ఇకపోతే మా అమ్మ పరమ సాత్వికురాలు. ఎదిగిన పిల్లలకి సలహాలిచ్చే మనస్త-త్వం కాదామెది. మీ నాన్నగారికి మీ అమ్మంటే భయమనీ, ఆవిడ చెప్పుచేతల్లోనే ఉంటాడనీ, అలాంటి పరిస్థితే నాకు కల్పిం-చాలనీ నువ్వు కనక ప్రయత్నాలు చేస్తే అవి వికటిస్తాయే తప్ప, ను-వ్వాశించింది మట్టుకు జరగదు.

"మా అమ్మనిన్ను ఏ విధంగానూ సతాయించటల్లే-దు. అందరికంటే ముందుగా లేచి, చన్నీళ్లతో స్నానం చేసి, తులసి మొక్కకి ప్రదక్షిణాలు చేసి వంటింట్లో చేరుతుంది. ఆ తరువాతి శ్రమంతా ఆమెదే. నువ్వు కలగజేసుకొని సహాయ-పడాలేతప్ప తనంత తానుగా ఎవర్నీ సహాయం అర్థించదు."

"సర్లెండి, సవరపూడి సూ-రేకాంతంగారి కూతురంటే అక్కడంటే చెల్లుతుంది కానీ ఇక్కడకాదు. చింతలపూడి ఛా-యాదేవిగారి కోడలంటేనే ఇరు-పక్షాల గౌరవంగా ఉంటుంది. మీ మాటే శిరోధార్యం. అయితే చిన్న చికాకు తప్పదు. నాకు మా అమ్మ వంటలే నచ్చేవి. పెద్దొ-దిన రావడంతో అమ్మ వంట భారం వదిలేసింది. ఇంట్లో రుచులు మారిపోయాయి. చిన్నొదిన రావడంతో అమ్మ వంటభారం పగలొకరూ, రాత్రొ-కరూ వహించాలని ఉత్తర్వులు జారీ చేసేసింది. కాఫీమట్టుకు తానే కలిపేది. ఎవర్నీ కలపని-చ్చేదికాదు. దాంతో చదువుకొనే నాకు పాఠాల్ని రుబ్బడమేకాని, పాకశాస్త్రం అలవడలేదు. 'రేపు పెళ్ళయి అత్తింటికి వెళ్తే వంట నే-ర్పలేదని తన్నాడిపోసుకొంటారనీ, వదినల దగ్గర చూసి నేర్చుకోవే!' అనీ అమ్మ చాటుగా చివాట్లేసి-నా, వదినలు నన్ను వంటింట్లో అడుగుపెట్టనిచ్చేవారు కాదు. అది నాకూ హాయనిపించడంతో నేను వంట గదికేసి చూడలేదు."

"మీ యింట్లో ముగ్గురి వంటలు రుచి చూసినదానివి, ఎవరి వంట నీకు బాగా నచ్చేది?"

"నా పెద్దన్నయ్య ఓ ఎలక్ట్రానిక్ వ్రైయింగ్ మెషిన్ కొని వంటింట్లో అమర్చాడు. అందుకని వదిన-లకిద్దరికీ మామూలుగా అయితే ఇన్ని, అతిథులొస్తే ఇన్ని, వాళ్ళతో డ్రైవర్లు కూడా వస్తే మరిన్ని అన్న కొలతల వంటలే తెలుసు కానీ రుచికరంగా చెయ్యడం రాదు!".

"మన పెళ్ళయిన ఈ ఆర్నె-ల్లలోనూ నేను మీ యింటికి నాలుగుసార్లు వచ్చాను. వంటలన్నీ అద్భుతంగా ఉన్నాయే మరి! తీరికూర్చొ-ని నీ వదినల మీద నేరాలు చె-ప్పకు!"అన్నాడు నారాయణ.

"అయ్యోఖర్మ! మీరొచ్చినప్పు-డల్లా వంట చేసింది మా అమ్మే. వడ్డనలు చేసింది మట్టుకు మా వదినలూ, నేనూ. మా అమ్మ చేసింది డామేజ్ కంట్రోల్. నేను

మా అమ్మ ప్రభావంనుంచి తప్పుకొని మీ యింటి పద్ధతులికీ, రుచులకీ అలవాటు పడాలి. అత్తయ్యగారిలా వంట నేర్చుకోవాలంటే ఆవిడ కుర్చీ వేసుకొని కూర్చుని సలహాలిస్తోంటే, మీ అందరి జిహ్వాచాపల్యాల గురించి తెలుసుకొని,తగ్గట్టుగా వంట ఇట్టే నేర్చేసుకొంటాను. దీనికి మీరు మీ అమ్మగార్ని ఒప్పించాలి మరి."

"అది పెద్ద చికాకే. ఇబ్బందిక్రమైన విషయం. నా వదిన ప్రయత్నించి ఓడిపోయింది. నా చెల్లి శారద ప్రయత్నించి ఓడిపోయింది. అమ్మకి వంటచేసే అవకాశం లేకపోతే అధికారం పోయినంతగా బాధపడ్తుంది. అంటీముట్టనట్టుగా సహాయం చేస్తూ పద్ధతులు గమనించు." అన్నాడు నారాయణ.

"సర్లేండి, వీలు చూసుకొని ఈ విషయమై నేనే మాట్లాడ్డానికి ప్రయత్నిస్తాను,"అందిలక్ష్మీకాంతం.

"మా అమ్మతో మాట్లాడ్డానికి ముహూర్తం అవసరం లేదు. భయపడ్డం అంతకంటే అవసరం లేదు. ప్రయత్నించు. తను ఒప్పుకొంటే నాకూ సంతోషమే!"అన్నాడునారాయణ.

ఆ మర్నాడుదయం ఛాయాదేవి పెరట్లో అరుగు మీద కూర్చుని పిండి రుబ్బుతోంటే ఉన్నట్టుండి రెండు భుజాలూ బెణికి 'అబ్బా!' అని అరిచింది. టీవీలో ఏవో వార్తలు వింటోన్న లక్ష్మీకాంతం, తోటికోడలు శ్రీదేవీ, ఆడపడుచు శారదా ఒక్క ఉదుటున లేచి పెరట్లోకి పరుగెత్తారు, "ఏమైందే-మైంది?" అంటూ. లక్ష్మీకాంతం, శ్రీదేవి అరుగుమీద చతికిలబడ్డ అత్తగార్ని లేవనెత్తి లోపలికి నెమ్మదిగా నడిపించి ఆవిడ మంచం మీద పడుకోబెట్టారు. .

శారద అమృతాంజనం రోల్ తీసుకొచ్చి తల్లి భుజం చుట్టూ రాస్తూ తిప్పింది. నారాయణ పోయి తెలుసున్న డాక్టర్ని పిలిచాడు. ఆయన పరీక్షించి ఓ రెండు పెయిన్ కిల్లర్ టాబ్లెట్లు రాసి, ఉదయం, రాత్రీ వేసుకోమని చెప్పి వెళ్ళాడు. నారాయణ వాటిని కొని తీసుకు రావడమే కాకుండా, అత్తగారికి ఫోన్ చేసి సంగతి చెప్పాడు. సాయంకాలం ఆరయ్యేసరికి లక్ష్మీకాంతం తల్లిదండ్రులు టాక్సీ చేసుకొని వచ్చేసారు. ఇద్దరూ ఛాయాదేవికి ఓదార్పు వచనాలు చెప్పారు. కాంతం కాఫీలు కలిపి, తల్లి దండ్రులకిచ్చి, తండ్రిని తీసుకుపోయి టీ.వీ ముందు కుదేసింది.

సూరేకాంతం ఏ విధమైన అరమరికలూ లేకుండా వంటయింట్లోకి దారి తీసింది. కూతురు కాంతాన్నీ, ఆమె తోటికోడలు శ్రీదేవినీ తన వెంట రమ్మని చెప్పడంతో వాళ్ళు అనుసరించారు. "నేను మీ అత్తగారివద్ద కూర్చుని కబుర్లు చెబ్తూ కూర్చుంటాను. వంట ప్రయత్నాలు చెయ్యండి మరి," అని తిరిగి వచ్చి, వియ్యపురాలి మంచం పక్కన కుర్చీలో కూర్చుని మాటల్లోకి దిగింది.

క్రితంరోజు ఆఫీసుపని మీద పొరుగూరు పోయిన ఛాయాదేవి పెద్దకొడుకు రామం చీకటిపడే వేళకి ఇల్లు చేరాడు. సంగతి తెలుసుకొని, ముందుగా తమ్ముడి మావగార్ని పలకరించి, అటుపైన లోపలికి పోయి, తమ్ముడి అత్తగారికి నమస్కారంచేసి, "నారాయణ మిమ్మల్నిఅనవసరంగా ఇబ్బంది పెట్టేశాడనుకొంటాను. ఇలా అన్నానని కాదు కానీ, మీరిద్దరూ రావడం నిజంగా మాకు ఆనందంగా ఉంది," అని తల్లిపక్కన కూర్చుని ఆమె భుజానికి మరోసారి అమృతాంజన్ రోల్ రాస్తూ నెమ్మదిగా మందలించాడు. "ఎలెక్ట్రిక్ గ్రైండర్, మిక్సీలు ఉన్నాయి కదమ్మా! వాటిని ఊరికే రెండుమూడు రోజులకోసారి దుమ్ము దులపడమే తప్ప వాడకం లేదు. చెబ్తే వినవు. అన్నీ ఉండి కష్ట పడ్డమెందుకు చెప్పు?"

"కాదయ్యా రామారావూ! ఈ వయసులో మాకలానే ఉంటుంది. ఏదో ఒక వ్యాపకం ఉంటేనే కాలూ చెయ్యీ ఆడుతుంది కదా? మావా, ఉత్తరం ముక్క చదువులు. వంటిల్లే మాకో కాలక్షేపం. ఇందాక మాటల మధ్యలో ఓ సారి వంటింట్లోకి వెళ్ళి కాస్సేపు గమనించాను. నా కూతురు కాంతం, నీ భార్య శ్రీదేవి వంటగదిలో పడుతున్న పాట్లు చూసిన నాకేమనాలో తెలియటల్లేదు. ఏడాది తేడాలో నా కొడుకులిద్దరి ఇద్దరి పెళ్లిళ్లు అయిపోయాయి. కోడళ్ళిద్దరూ గ్రాడ్యుయేట్లే అయినా ఆ అర్హతలకి ఉద్యోగాలు దొరికే రోజులు కావు. అలాగని వాళ్ళు ఉద్యోగాలు చేయవలసిన అవసరం కూడా లేదు. ఓ

నెలరోజులు నా పక్కనే ఉండి పనులన్నీ నేర్చుకొన్నారు. మా విశాలమైన పెరట్లో తోట పనులు నేర్చుకొన్నారు. ఎప్పుడైనా అవసరమొస్తే తప్ప బజారులో కూరలు కొనడమనేది లేదు. నేను వంటయింటినించి వైదొలగి పదవీ విరమణ చేసేశాను. నా కోడళ్ళిద్దరూ కాంతాన్ని చదువు ధ్యాసలోకి దింపి గారాబం చేసే, చేతులు కాల్చుకోకుండా చేసి పారేశారు. కాంతానికి మీ యింట్లో పరువు పోతుందేమోనని నాకు లోలోన భయం భయంగానే ఉంది. నీ భార్య శ్రీదేవికూడా అంతంత మాత్రమే. నేనిక్కడ ఓ నెలరోజులు మకాం వేసి వాళ్ళిద్దర్నీ ఓ దారిలో పెట్టి వెడ్తాను. సరేనా? ఆ లోపులో మీ అమ్మగారు కూడా పూర్తిగా కోలుకొంటారు."

"అంతకంటేనా, అత్తయ్యగారూ? మా అమ్మకి నచ్చచెప్పండి. తానూ, మేమూ కుడా ఏమి అనుకోము." అన్నాడు రామారావు.

"ఏమ్మా శారదా, చదువుమీద ధ్యాస పెట్టి పెద్ద చదువులు చదువు. కానీ ఇంటిపనులనేవి కూడా బుద్ధినీ వికసితం చేస్తాయి." సూరేకాంతం శారదని దగ్గరగా తీసుకొంటూ అంది.

"అన్నట్టు మీ అన్నదమ్ములకిద్దరికీ చనువు తీసుకొని మరో మాట. ఇలాంటి పెద్ద ఇళ్ళ స్థలాలమీద బిల్డర్స్ నాలుగైదు ఫ్లాట్లు ఇస్తామని మభ్య పెడ్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోకండి. మీ ఇంటిని సమష్టిగానూ, పెరడు భాగాన్ని పచ్చదనంతోనూ కాపాడుకోండి."

సూరేకాంతం ఆ రాత్రి వియ్యపురాలు ఛాయాదేవికి కంచంలో అన్నం కలిపి ముద్దలు తినిపిస్తూ సుద్దులు చెప్పింది. "వదినా మీ పిల్లలకి మీ వంటలు బావుంటాయి. కోడళ్ళకి వాళ్ళమ్మలు చేసిన వంటలు బావుంటాయి. అత్తింట్లో అడుగులు పెట్టిన అమ్మాయిలు రుచుల మార్పువల్ల కొంత యిబ్బంది పడతారు. వాళ్ళ మానాన్న వాళ్ళని వంటింట్లో వదిలేస్తే కొత్తరుచులు సృష్టిస్తారు. భార్యల వంటలకి భర్తలు అలవాటు పడిపోక తప్పదు. మనం ఆంటీ ముట్టని వానప్రస్థంలోకి వెళ్లిపోవడం మంచిది. ఆపద్ధర్మంగా మధ్యమధ్యలో ఓ సారి వంటచేయాల్సి వచ్చినా కాంతాన్నో, శ్రీదేవినో, ముఖ్యంగా శారదనో పక్కన ఉంచుకోండి. మీరు నోరువిప్పి ఏమీ చెప్పకుండానే వాళ్ళకి వంట చేసే పద్ధతులూ, రుచుల్లో తేడాలు తెలిసొస్తాయి."

ఆకాశంలో మేఘాల్లో విహరిస్తున్న ఛాయాదేవితో సూరేకాంతం అంటోంది. " ఛాయా! ఏమిటో ఈ మాయదారి సినిమా వాళ్లందరూ మనల్నిద్దర్నీ అతికర్కశమైన స్త్రీ విలన్ల గానూ, బద్ధవైరులుగానూ చిత్రీకరించేశారు! అలా దిగువకి ఓ సారి ఆ చింతలపూడి వారింట్లోకి చూడు. మనమెంత స్నేహంగా ఉన్నామో!"

"బడాయి కబుర్లు చెప్పకు! చింతలపూడి ఛాయాదేవి కొడుక్కి నవరపూడి సూరేకాంతం కూతుర్నిచ్చింది కాబట్టి, ఆ కారణంగా ఛాయాదేవి వియ్యపురాలితనం బరువూ, విలువా ఎక్కువ. లౌక్యంగా సూరేకాంతం చింతలపూడి వారింటికి పోయి అంతర్లీనంగా తన ఆధిక్యతను ప్రదర్శించింది. అదే-సూరేకాంతం కొడుక్కి ఛాయాదేవి కూతుర్నిచ్చిఉంటే, ఛాయాదేవి రెండు జబ్బలూ బెణికితే, 'మా అమ్మనోసారి చూసొస్తాను అని ఛాయాదేవి కూతురు అత్త సూరేకాంతాన్ని అడిగితే –'ఏం చోద్యమే తల్లీ! ముక్కు జలుబూ, జబ్బబెణుకూ అంటూ గోరంతల్ని కొండంతలు చేసి పరుగులు తీయడం! నీ కొంగు పట్టుకొని వదలని నీ మొగుణ్ణి అడుగు. అవునూ, కాదూ అనడానికి నేనెవర్ని?' అని విరుచుకు పడేదా,కాదా?"

ఎవరికెవరూ తక్కువ తినలేదు మరి.

(తెలుగు చిత్రసీమలో తమవైన ముద్రలు వేసిన నటీమణులు కీ.శే. సూరేకాంతం, ఛాయాదేవి గార్లకి నమస్కృతులతో)






# ఉపాయం గల ఉపాధ్యాయుడు



విద్యానగరం జమీందారు వీరవెంకటరాయలు .ఆయన తన జమీ ని అన్నివిధాలా వృద్ధిచేశాడు. చోడవోలు అనే గ్రామం ఒక్క చదువు లో వెనుకబడి ఉంది. ప్రజలంతా అన్నీ తెల్సుకున్నా, చదవను వ్రాయను మాత్రం రాకపోడం ఆయనకు తలవంపులుగా ఉండేది. ప్రజలు వారి వారి వృత్తులు నిర్వహించు కుంటూ తమపిల్లలకు వారిఅనుభవంతో వృత్తి విద్యలునేర్పుతూ హాయిగా జీవిస్తున్నా, అక్షర జ్ఞానం లేకపోడం జమీందారును చాలా ఇబ్బంది పెట్టసాగింది. ప్రపంచం ఆధునికంగా ఎంతో మారుతున్నా తన చోడవోలు గ్రామప్రజలకు చదువు రాకపోడం వలన కష్టాలు కలుగుతాయని ఆయన చాలా బాధపడుతుండేవాడు.

ఎవరినైనా, పండితుని పిలిపించి తనజమీలోని చోడవోలు గ్రామంలో పాఠశాల నెలకోల్పాలని చాలా మార్లు ప్రయత్నిచాడు. కాని ప్రజలెవ్వరూ తమ పిల్లలను పాఠశాలకు పంపకపోడంతో ఆపండితులు 'మేం ఊరకే కూర్చుని చదువు చెప్పకండా జీతం ఎలా తీసుకుంటామని' వెళ్ళిపోసాగారు.

ఈ సమస్యను ఎలా



పరిష్కరించాలో తెలియక ఎంతో ఆలోచించి చివర కు ,జమీందారుతనదివాన్‌సలహాతో తన జమీకి పొరుగునే ఉన్న' మైత్రీ దేశం 'గురుకులంనుండీ ఒకపండితుని పిలిపించాడు.

జమీందారు ఆపండితునితో "పండిత శ్రేష్టా! ఎలాగైనా మా చోడవోలు ప్రజలను మీరు విద్యా వంతు లను చేయాలి. ప్రపంచం ఎంతో మారిపో తున్నా ,మారుమూల ఉన్నమా చోడవోలుగ్రామ ప్రజలు విద్యా జ్ఞానం లేక , బయటిదేశాలకు వెళ్ళినపుడు ఇబ్బందులపాలవుతున్నారు. తమరెలాగైనా మా చోడవోలు గ్రామ ప్రజల పిల్లలకు చదువు నేర్పితే మేము సంతోషిస్తాం. కనీసం చదవనూ , వ్రాయనూ వస్తేచాలు, పెద్దపెద్ద గ్రంధాలు పఠించనక్కరలేదు. మీకష్టం ఉంచు కోం. ఉపాధ్యాయుడే ఊరికి దేవుడు .ఎలాగైనా మాజమీలో చదువురాని వారు లేకుండా చేయాలి" అని వినయంగా మనవి చేసుకున్నాడు.

ఆ పండితుడు " జమీందారుగారూ !మీరేం బాధపడకండి, ఏదో ఒక ఉపాయం పన్నినాప్రయ త్నం నేను చేస్తాను, మీరు మాత్రం నేను చదువు చెప్పను వచ్చిన ఉపాధ్యాయుడనని ఎవ్వరితో అనకండి. అంతే కాక తమరు ఒక పాఠశాల ప్రారంభించ బోతున్నట్లు కానీ,ప్రజలను తమ పిల్లలను పంపమని కానీ

ఏప్రకటనా చేయకండి. మౌనంగా చూస్తుండం డి.నేను చేయబోయే ప్రయత్నాన్ని.ఈ నాస్వంత ఆలోచన ఎంతవరకు ఫలిస్తుందో చూస్తాను. మరి శలవు." అని తనకు కేటాయించిన ఆగ్రామ వసతి గృహంలోకి మకాం వచ్చి,ఆ రాత్రి విశ్రాంతి తీసుకున్నాడు.

ఆ మరునాడు తానూ తన ఆవులను, గేదెలను జమీందారు గారిచ్చిన ఒక సేవకుని మారు వేషంలో తన కుమారునిగా చెప్పుకుని పశువులను మేపేందుకు వెళ్ళేవారందరితో కల్సి, పెద్దలు, పిల్లలందరితో 'తాను పరదేశిననీ తనకు జమీందారుగారు పశువులను ఇచ్చారనీ వారితో పాటుగా తననూ తనపశువులను మేపుకోను రానివ్వమనీ' కోరాడు.

వారు ఎంతో సంతోషంతో "దానిదేముంది ఈ జమీ అంతా మా ప్రభువులది. ఆయనెంతో మంచిప్రభువు. మాకే కష్టంరానివ్వరు. ఆయన పాలనలో మేము సుఖంగా ఉంటున్నాం. మీరూ జమీందారుగారిచ్చిన పశువులను మేపుకోను వస్తున్నారు. సంతోషంగారండి" అని తోడుగా తీసుకెళ్ళారు.

అడవిలో పశువులను మేపుకుంటూ ప్రజలందరితో కలసిపోయాడు పండితుడు. క్రమేపీ వారికి ఎన్నో కథలు, పాటలూ, పద్యాలు వినిపించే వాడు. వాటి అర్థాలు చెప్పేవాడు. భారత, భాగవత, రామాయణ కథలన్నీ చెప్పగా, చెప్పగా వారు వాటిని ఎంతో ఇష్టంగా వినసాగారు. ఇలా ఆయన వారి అభిమానం చూరగొన్నాడు.

ఒకరోజున ఆపండితుడు ఒక తాళపత్ర గ్రంథంతెచ్చి "దీనిలో ఉన్న పద్యాలు మీరెవరైనా చదవండి, ఎంత బాగున్నాయో! ఈ గ్రంథంలో మనం చేసే పనులను బట్టి మనకు రాబోయే జన్మలు ఏంటో తెలుస్తాయ్" కావలంటే మీరే చదువుకోవచ్చు" అనగా వారు మౌనం వహించారు.

పండితుడు "ఏంటిమీకు ఇష్టం లేదా? పోనీ మీకు ఇంకోతేలికైనవచనంలో ఉన్న గ్రంథం చూపుతాను" అని, అడవిలో పశువులను మేపుతున్న కుమారుడని చెప్పుకున్న నాగప్పతో పండితుడు, "నాగప్పా! ఆ తాళపత్రగ్రంథం పట్టుకురా! నీవు రాబోయే జన్మలో ఎక్కడ పుడతావో చూసిచెపుతాను" అని నాగప్పను పిలిచి, ముందుగానే అతనికిచ్చిన తాళపత్రగ్రంథం, తీసుకుని విప్పి చదివి" నాగప్పతో పాటుగా మీ అందరి భవిష్యత్తు కూడా కావాలంటే మీపేర్లను పట్టి చెపుతాను. కావల్సినవారు రండి" అని ముందుగా నాగప్ప పేరు తాళపత్ర గ్రంథంలో చూసి, వేళ్ళతో లెక్కించి, ఒక కాయితం మీద వ్రాసి" నాగప్ప మావాడు కనుక వాడికి రాబోయే జన్మేకాక ఇక కొద్ది కాలంలో జరిగే విషయాలన్నీ చెప్తున్నాను. వీడు నా దగ్గర కొంచెం చదువు కున్నాడు కనుక వీడి త్వరలో జమీదారుగారు తన ఆస్థానంలో ఒక ఉద్యోగం ఇవ్వబోతున్నారు. ఆ తర్వాత వీడికి ఉద్యోగం వచ్చిందన్న పొగరుతో, తండ్రినైన నన్ను లెక్కచేయడు. దానివల్ల వీడికి రాబోయే జన్మ గాడిదజన్మ. వీడుకనుక ఈవిషయం తెల్సుకుని పొగరుగా ఉండక, తల్లి తండ్రులను గౌరవంగా, భక్తిగా చూసుకుంటే వీడు రాబోయే జన్మలో ఒక రాజుగా జన్మించవచ్చు. అది వీడు

ఇప్పుడు తెల్సుకుని ఆచరించే విధానాన్ని బట్టి ఉంటుంది." అని చెప్పాడు. అక్కడి పెద్దలకు, పిల్లలకు అంతా తమ రాబోయే జన్మ గురించీ తెల్సుకోవాలనే కోరిక కలిగింది.

ముందుగా పండితుడు చిన్నపిల్లల పేర్లు అడిగి లెక్కలుకట్టి "నీపేరు పుల్లప్ప. నీకు స్థిరచిత్తం లేదు. నీవు ఒక పనిమీద మనస్సు నిలుప లేవు.అందువల్ల నీకు అన్నం దొరకడం కూడా కష్టమవుతుంది. రాబో యే జన్మలో నీవు కోతి గాజన్మించి, ఈ అడవిలోనే చెట్లపై తిరుగుతూ, పండ్లు కూడా దొరక్క, ఊరిలో ప్రవేసిస్తావు, అక్కడ అందరూ నిన్ను రాళ్ళతో కొడతారు. నీ బాధ పడలేక జమీందారుకు మొర పెట్టుకోగా ,ఆయన ఒక కోతులు పట్టేవాడిని పిలిపించి, నిన్ను పట్టుకుని చంపితే వెయ్యి రూపాయలు ఇస్తానంటాడు" అని చెప్పగానే వాడు గట్టిగ ఏడ్వసాగాడు.

పండితుడు వాడి భుజంతట్టి "పుల్లయ్యా! ఇది రాబోయే జన్మకథ .నీవు అన్నీ తెల్సుకుంటే చెడ్డ పనులు చేయకుండాఉంటే నీకా బాధలేవీవుండవు. ఐతే నేను చెప్పిన విషయాలన్నీ మరచిపోకుండా నీవు ఒక కాయితం మీద వ్రాసుకుని అప్పుడప్పుడూ చదువుకుంటూ ఉంటే మంచిది. నీకో మంత్రం కూడా చెప్తాను, కాయితం తెచ్చి వ్రాసుకో" అని చెప్పాడు.

పుల్లాయ్య "అయ్యా!నాకు చదవను, వ్రాయనూ రాదుకదా! మరి ఎలా?" అని బాధతో చెప్పగా, పండితుడు నవ్వుతూ "నీకు ఇష్టమైతే నేను నీకు ఇక్కడే చదవను, వ్రాయను చెప్తాను నేర్పుతాను. మా నాగప్పకూ నేను పశువులను కాస్తూనే చదవను, వ్రాయను నేర్పాను. నీకూ అలానే నేర్పుతాను" అని చెప్పాడు.

పండితుడు ఇంకా కొందరు పిల్లల పేర్లు అడిగి వారిరాసులు లెక్కించి నట్లు నటించి,వారి అలవాట్లు, కోరికలు అడిగి ,వారి రాబోయేజన్మల్లో ఏ ఏ జీవులుగా పుట్టబోతున్నారో చెప్పసాగాడు. కొందరు, ఎలుకలుగా, కొంద రు పిల్లులుగా, కొందరు కొంగలుగా, చిలుకలుగా, పండ్లచెట్లుగా మరికొంద రు పండితులుగా, ఇంకో కొందరు బాగా ధనవంతులుగా -- ఇలా వారి రోబోయే జన్మల్లో కాబోయే పుట్టుకల గురించీ చెప్పగా వింటున్న పెద్దలంతా తాము తమ రాబోయే జన్మలగురించీ తెల్సుకుంటే బాగుంటుందనే భావన కలగ సాగింది.సహజంగా ప్రతి ఒక్కరికీ తాము ఇంకా మంచి జన్మ లు ఎత్తాలనే భావన, వాటిగురించీ తెలుసుకోవా లనే కోరిక కలగటం సహజం. ఆ భావనను ఉపయోగించుకుని మన పండితునికి తాను చేయ తలపెట్టిన పని సాధించగలననే నమ్మకం పెరగసాగింది.

మిగిలిన పెద్దలందరితో "మీకూ కావలిస్తే మీ రాబోయే జన్మల గురించీ చెప్తాను. ఐతే మీ జన్మలు ఎలాంటివి వుంటాయో అందరిముందూ చెప్తే మీకు బాధగా ఉండవచ్చు. కనుక మీ అందరికీ కాయితా లపై వ్రాసి ఇస్తాను. మీరు ఇళ్ళకెళ్ళి చదువుకోవచ్చు" అని పండితుడు అన్నాడు.

అందరూ 'తమకు చదువురాదని, చదువు గురించీ తమ జమీందారు ఎంత చెప్పినా తాము పట్టించుకో లేదనీ, తమ రాబోయే జన్మల గురించీ తాము తెల్సుకోవాలంటే ముందుగా చదువు నేర్చుకుంటామనీ,

ఐతే తమ పొలం పనులు, మొదలైనవి మానుకోడం కూదరదనీ, తమ పిల్లలను పాఠశాలకు పంపితే తమ పనులు ఆగిపోతాయనే భయంతోనే తాము జమీందారు గారు పెట్టిన పాఠశాలలకు తమ పిల్లలను పంపలేదనీకూడా'చెప్పారు.

పండితుడు, "మీరెవ్వరూ మీ పనులు మానుకోనక్కరలేదు. పెద్దలకూ, మీ పిల్లలకూ కూడా నేను ఇక్కడే మా నాగప్పతో కలిపి చదువు చెప్తాను." అన్నాడు.

అందరూ పండితుని మాటలకు అంగీకరించారు. ఇహనేముంది మన పండితులవారు మధ్యాహ్న సమయాల్లో అందరికీ నదీతీరంలో చెట్టుక్రింద ఉన్న ఇసుకలో అక్షరాలు వ్రాయడం నేర్పుతూనే, శతక పద్యాలు, వాటి అర్థాలు, బాలరామాయణ శ్లోకాలు, మహాభారత, భాగవత కథలు, మొదలైనవి నోటితో చెప్తూ, నోటి గణితం కూడా చెప్పసాగాడు. అందరూ వ్రాయడం చదవడం, గణిత సమస్యలు కూడా పోటాపోటీగా నేర్చుకోసాగారు.పండితులవారు పద్యాలు అనేకమార్లు పలికించడం వలన వారికి అర్థం కూడాబోధించడం వలన,అతి సులువుగా కంఠతా పట్టసాగారు.

పండితులవారు బోధించే మానవతా విలువలను గుచించే కాక, మట్టిలో ఉండే ఖనిజాలు, మొక్కలతీరు తెన్నులు,మొక్కలకువేసే సహజ ఎరువులు, ఏ పంటకు ఎంత ఎరువు వేయాలి, ఏ పంట వేస్తే అధికంగా దిగుబడి ఉంటుంది, ఏ పశువులకు ఎలాంటి పోషణనివ్వాలి, నీటిని పొదుపుగా వాడటం గురించిన అనేక విషయాలువారికిఅవగాహనయై, వారి నిత్య కృత్యాల్లో వాటిని పాటిస్తూఎంతో అధిక దిగుబడులు పొంద సాగారు.

అంతేకాక ఆరోగ్యం గురించీ, నిత్యం తీసుకోవలసిన ఆహారంగురించీ, బియ్యం మాత్రమేకాక, తాము పండించే రాగి, సజ్జ, జొన్నవంటి తృణ ధాన్యల వలన, కలిగే మేలు గురించీ,ఆకుకూరలు తినడం వలన ఎంత లాభమో ముఖ్యంగా పిల్లలకు వివరిస్తూ, తాను స్వయంగా ఆకుకూరలతో చేసిన వంటకాలు వారికి మధ్యాహ్న భోజన సమయంలో పెట్టి మంచి అవగాహన రుచిపూర్వకంగా కలిగించాడు.

అంతేకాక ఎవరు అధిక పద్యాలు కంఠతాపట్టి వప్పచెప్తారో వారికి బహుమతి కూడా ప్రకటించాడు. దీంతో పిల్లలతో పాటుగా పెద్దలుసైతం పండితుని ఇంటికి రాత్రులు వెళ్ళి పద్యాలు చెప్పించుకోసాగారు. మగ వారంతా చదువుకుంటుండగా ఆ గ్రామంలో స్త్రీలు సైతం పండితుల వారి ఇంటికి సాయం సమయాల్లో తీరికవేళల్లో వెళ్ళి చదువు నేర్చుకోసాగారు. అలా అలా పండితుని ఇల్లు ఒక పాఠశాలగా మారింది.

తాను కోరిన మార్పు ఆగ్రామ ప్రజల్లో వచ్చినందుకు పండితులవారు ఎంతగానో సంతోషించారు. ఆ సంక్రాంతి పండుగకు అందరికీ పోటీలు నిర్వహించి బహుమతి ప్రదానోత్సవానికి జమీందారిని ఆహ్వానించారు.

జమీందారుగారు ఆగ్రామ ప్రజలు నేర్చిన చదువు, శతక పద్యాలు, నోటి గణితంలో సామర్థం ఎంతో పెద్ద సమస్యలకు సైతం నోటి పరిష్కారం, తిలకించి ఎంతో ఆనందించారు.

చిత్రలేఖనం, స్వంతంగా పాటలు కట్టి పాడే విధానంలోని పోటీ జమీందారుగారి నెంతో ఆనందపరిచింది. కొందరి చేతి వ్రాత ఆయనకు ఆశ్చర్యాని కలిగించింది. పిల్లలతో పాటుగా మగ వారు, స్త్రీలు సైతం పోటీ పడటంఆయన ఆనందానికి పట్టపగ్గాలు లేకుండాచేశాయి.

తన గ్రామ సమస్యను ఇంత సులువుగా పరిష్కరించిన పండితులవారిని ఘనంగా సన్మానించారు జమీందారుగారు.

పండితులవారు మాట్లాడుతూ, "ప్రియమైన ఈ గ్రామ సోదర సోదరీ మణులారా! పిల్లలారా! ఈరోజు నాకెంతో ఆనందంగా ఉంది. నేను చదివిన చదువుకు సార్థకత లభించింది. చదువు పదిమందికీ ఉపయోగపడిన నాడే దాని విలువ మరీ పెరుగుతుంది. జమీందారుగారు ఎంతో కాలంగా మీ గ్రామం లో పాఠశాల ప్రారంభించి మిమ్ము విద్యావంతులను చేయలని సంకల్పించారు.దానికై ఎన్నోప్రయత్నాలు కూడాచేశారు. ఆపని ఈ రోజున భగవంతుని మా గురుదేవుని ఆశీర్వచనాలతో ఫలించడం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నాను. మీకు విద్య వలన కలిగే మేలు ఈ పాటికే తెల్సిఉంటుంది. ఇతర గ్రామాలకు, ఇతరదేశాలకు వెళ్ళి నపుడు మీరు మోసపోరాదని, ఇబ్బందులు పడరాదని మన జమీందారు గారి ఉద్దేశ్యం. అది ఇపుడు ఫలించింది. మీ పంటలు, మీ పండ్లు ఇతర దేశాలకు పంపిన పుడు లావాదేవీల విషయంలో మీరు ఇంతకాలం మధ్యవర్తులపై ఆధార పడటం వలన వారు మీకు చదువురాదని గ్రహించి మిమ్ము మోసం చేస్తున్నారని జమీందారుగారు గ్రహించారు. ఇపుడు మిమ్మల్ని మోసం చేయగల ధైర్యం ఎవ్వరికీలేదు. మీపిల్లలు, మీరు, మీగ్రామంలోని స్త్రీలుసైతం చదవను వ్రాయను, లెక్కలు గుణించనూ నేర్చారు. చదువుకు పనులు అడ్డురావు.

మీరంతా పనులు ఆగిపోతాయని ఇంతకాలం చదవలేదు. చదవడం వలన పనులు ఆగవు, అని మీకు ఇపుడు తెలిసి ఉంటుంది. నిజానికి ఈ వ్యక్తినా కుమారుడు కాదు. జమీందారుగారు నాకు తోడుగా పంపిన వారి సేవకుడు. ఇతనూ నాకెంతో సహకరించాడు ఓపిగ్గా. నా పాచిక పారి మీరం తా మీ మీ రాబోయే జన్మల్లో కాబోయే పుట్టుకలగురించీ తెల్సుకోవాలన్న కోరికతో మీకు తెలీకుండానే చదువుకున్నారు. మీ జమీందారు వంటి వారు పాలకులైన దేశంలో దేనికీ కొరవ ఉండదు. అల్లాంటి పాలకులు సాధించలేనిదీ ఉండదు. నిజానికి మీ జమీందారుగారు మీపాలిటి దైవం. వారు నా కప్పగించిన పనిని నేను పూర్తిగా చేయ గలిగాననే అనుకుంటున్నాను. మీకంతా చదువురాకున్నా మీ స్నేహభావానికి, కట్టుబాటుకు, నాపై చూపిన ఆదరానికీ, మీజమీందారు గారిమీద మీకున్న గౌరవానికీ నాకు చాలా ఆనందంగా ఉంది. మీవద్ద నిజం దాచినందుకు నన్ను మన్నించండి" అని చెప్పగానే ఆగ్రామ ప్రజలు, జమీందారు సైతం కరతాళధ్వనులు చేశారు.

ఏ పని సాధించాలని పట్టుదలతో పాటుగా ఉపాయమూ అవసరం.

ఆదూరి హైమావతి

***

# కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుడు



ప్రతీ జీవుడు తాను చేసు కున్న పాప పుణ్యాల ఫలితం గా 84 లక్షల జీవరాశులలో ఏదో ఒక జన్మ ఎత్తి తీరాలి అని పురాణాలు తెలియజేస్తున్నాయి .పాప పుణ్యాలు రెండింటికీ చావు పుట్టుకలు తప్పవు.పాప పుణ్యాలు రెండూ నశిస్తేనే మోక్షం . మోక్షం అంటే ఆత్మ కు చావు పుట్టుకలు లేకుండా పరమాత్మ శ్రీ మన్నారాయణుని చెంతకు చేరడం. దేవతలు జీవుడు ధరించే శరీరానికి మాత్రమే వరాలు ఇవ్వడం వల్ల ఆశరీరం నశించడం తో పాటు గా వారు ఇచ్చిన వరాలు నశిస్తాయి. శ్రీ మన్నారాయణుని కోరుకుంటే జీవునికి చావు పుట్టుకలు లేని మోక్షాన్ని ఇస్తాడని ధర్మశాస్త్రములు తెలియ జేస్తున్నాయి. .

మనం శ్రీ మన్నారాయణుని ఏరూపంలో ఆరాధించినా కోరుకుంటే మోక్షం లభిస్తుందని. వివిధ ఆధ్యాత్మిక గ్రంథాలు తెలియజేస్తున్నాయి అందు కలియుగం లో వేంకటేశ్వర స్వామి తో సమానమైన పరమాత్మ మరొకరు లేరు.. భవిష్యత్ లో ఉండరు (శ్రీ వేంకటేశ సమో దేవో నభూతో నభవిష్యతి) "అని శాస్త్ర గ్రంధాలు తెలియజేస్తున్నాయి . స్వామి అవతారాలలో "కృతేత్ నరశింహో భూత్" కృతయుగంలో ధర్మం నాలుగు పాదాల నడిచేది.గాన ఆ సమయంలో స్వామి నరసింహస్వామి గా అవతరించారట."త్రేతాయాం రఘునందనః" త్రేతాయుగ ములో ధర్మం ఒక పదం తగ్గింది.ఆకారణంగా అధర్మం తొలగించుటకు ధర్మసంస్థాపన కొరకు స్వామి శ్రీ రామచంద్రుని గా అవతరించారు."ద్వాపరే వాసుదేవశ్చ"ద్వాపరయుగంలో డధర్మం రెండు పాదాలు తగ్గింది. రాక్షసుల బాధల నుండి సాధుసజ్జనుల రక్షణ ధర్మ సంస్థాపన కై స్వామి శ్రీకృష్ణ పరమాత్మగా అవతరించారు."కలౌ వేంకట నాయకః" కలియుగం లో అధర్మం మూడు పాదాలకు పెరిగిన కారణంగా స్వామి అసలు భూమి పైన అవతరించ రాదని భావిం చారు. అయితే బృగు మహర్షి కలిలో ఎవరిని ఆరాధించాలో గుర్తించి మనకు తెలియజేయాలని త్రిమూర్తులైన బ్రహ్మ ,శివులను పరీక్షించి శపించి అక్కడి నుండి పాలకడలి చేరి శ్రీ మన్నారాయణుని దర్శించగా లక్ష్మీదేవి స్వామి పాదాలు సేవిస్తూ ఉంటే స్వామి ఆదమరచి నిద్రిస్తున్నట్లుగా బృగు మహర్షి భావించి కోపంతో స్వామి వక్షస్థలం పై ఒక్క తన్ను తన్నాడు.అయినా స్వామి కోపించి శిక్షించ కుండా బృగు మహర్షి ని గౌరవించి ఆదరించగా బృగు మహర్షి కలియుగం లో శ్రీ మన్నారాయణుని ఆరాధించుట వల్ల మంచి ఫలితం పొందవచ్చు అని తీర్మానించారు.కాని స్వామి చేసిన పనికి లక్ష్మీదేవి కోపించి స్వామిని విడిచి కొల్హాపూర్ (కరవీర పురం) వెళ్ళి పోయింది.స్వామి చివరకు తిరుమల తిరుపతి కొండగా పిలిచే "వరాహ నరసింహ స్వామి" కొండ చేరి కొన్ని షరతులతో కూడిన వరాహ నరసింహ స్వామి అనుమతు లతో ఆకొండపైన స్వామే ప్రత్య క్షంగా శ్రీ వేంకటేశ్వరుడుగా మకాం పెట్టడం జరిగింది.ఈవిషయం అందరికీ తెలిసిన విషయం గాన పెద్దగా వివరించ లేదు. తెలియని విషయాలు చాలా ఉన్నాయి వాటిని తెలుసు కునే ప్రయత్నం చేద్దాం. వేంకటాచల మహత్యాన్ని భవిష్యత్ పురాణం, బ్రహ్మ పురాణం,-స్కాంద పురాణం,వరాహ,వామన పురాణములు గరుఢ, మార్కండేయ పురాణములు,హరివంశములలో వివరించ బడి ఉంది. భగవంతుని అనుగ్రహం తో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.....

ముడుంబై వేంకటాచార్యులు

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుడు --2వ భాగం

కలియుగం లో శ్రీ వేంకటేశ్వరుని"" ఏడు కొండల వాడా" వేంకట రమణా గోవిందా.... గోవింద " అని అంటే చాలు .మనం కోరుకున్న అన్నికో-రికలు నెరవేరతాయ . ఈ కొండను కృతయుగంలో "వృషాద్రి "అని త్రేతా-యుగంలో "అంజనాద్రి"అని ద్వాపర-యుగంలో " శేషాద్రి " అని కలియుగం లో "వేంకటాద్రి " అని పిలవడం జరుగుతోంది. వేంకటేశ్వ-రుడు ఆ కొండ మీద ఉన్నందు వల్ల ఆపేరు వచ్చిందని మనం భావిస్తాం కాని బ్రహ్మాండ పురా-ణములో ఒక ఐతిహ్య మున్నది. దాన్ని తెలుసు కుందాం. అసలు " వేం " అనగా సకల పాప ములను "కటః" తొలగించునది."వేం" అమృత తత్వం "కటః" ఐశ్వ-ర్యం ఇచ్చునది.అని అర్థం. వేంకటాచల పర్వతమున-కు పడమర వైపు" నందన" అనే ఒక పట్టణంలో "పురం-దరుడు" అనే వేదపండితుడు గలడు.అతనికుమారుడు"మాధవుడు "తండ్రి వద్ద వేద వేదాంగాలు నేర్చుకుంటూ వ్రతాలు, పూజలు , వివాహాలు వంటివి ఒంటరిగా నిర్వహించే సామర్థ్యం కలిగి తండ్రిని మించిన తనయుని గా పేరు సంపాదాడు . కుమారునికి పెండ్లి వయస్సు వచ్చిందని తండ్రి భావించి పెళ్ళి కుమార్తె ను వెదికి చంద్ర-లేఖ అనే అమ్మాయి తో మాధవునకు వివాహం జరిపించాడు . వేడుకల-న్నీ పూర్తి అయిన తర్వాత కొంత-కాలానికి చంద్రలేఖ అత్తవారింటికి కాపురానికి వచ్చింది. రోజులు బాగానే గడుస్తున్నాయి .ఒక రోజు మాధ-వునకు పనిలేకుండా పోయింది . దాంతో మధ్యాహ్నం భోజనానంత-



రం తన భార్య తో తన మనస్సులోని కోర్కెను తెలియ జేయగా ఆమె తన భర్తతో పగలు భార్య భర్తలు సంసారం చేయకూడదు.అలాచే-స్తే రాక్షస సంతానం కలుగుతుందని పెద్దలు చెప్పినమాట. .మనం ఇత-రులకు ధర్మాలు చెప్పే వంశంలో పుట్టాము. మనం ధర్మాలు ఆచరిస్తూ ఇతరులకు చెప్పాలి . మనమే ధర్మం తప్పితే బ్రాహ్మ ణునిగా పుట్టి ఇతరు-లకు ధర్మాలు ఎలా చెప్పగలం.గాన అటువంటి ధర్మ విరుద్ధ మైన పనులు మనం చేయవద్దు. అంటూ రెండు చేతులు జోడించి నమస్కరించి అక్కడనుండి లేచి వెళ్ళి పోయింది. మాధవుడు కోరిక తో ఉన్నాడేమో భార్య అంగీక రచించి లేదని ఆమె పై కోపం తో ఇంటి నుండి బయటకు వచ్చి అక్కడకు దగ్గరలో నున్న ఒక చెరువు చెంతకు చేరగా అక్కడ ఒక పేద కడజాతికి చెందిన మహిళను చూసి ఆమె నల్లని ఆకర్షణీయ మైన అందాన్ని చూసి ముగ్ధుడై ఆమెను ఆమె అందాన్ని పొగడటం మొదలు పెట్టాడు .దాంతో ఆమె మాధవుని తో నన్ను నీ సొంత చేసు కోవాలి అంటే నీవు నాతోనే ఉండాలి .నేను తినే మాంసాహారం నీవు తినాలి. ఒక్క మాటలో నా యిష్టాలు అన్నీ నీ యిష్టాలు గా మారాలి.నాకోర్కెలు అన్నీ నీవే నెరవేర్చాలి ఈ ఒప్పందం నీకు అంగీకారం అయితే నీతో నేను కలిసి కాపురం చేయ-డానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. అనగా మాధవుడు సంతోషం తో ఆమె షరతులకు అంగీకరించి ఆమ తో సహజీవనం ప్రారంభించా-డు.ఈ విషయం అందరికీ తెలిసి బ్రహ్మణ కులం నుండి మాధవుని వెలివేయడం జరిగింది.దాంతో పూజా కార్యక్రమాలకు మాధవుని అందరూ పిలవడం మానివేశారు. ధనం వచ్చే మార్గం కనపడక దొంగ తనాలు ప్రారం భించాడు. ఎవరైనా దొంగతనం చేస్తూ ఉండగా అడ్డగిస్తే హత్యలు చేయడం ప్రారంభించాడు ఒక రోజు రాజు గారి ఇంట్లో దొంగతనం జరిగింది.రాజభటులు మాధవుని కోసం మాలిని ఇంటికి వచ్చి వెళు తుంటే మాలిని బంధువులు

(50 వ పేజీ చూడండి)

# తెలుగు సాహిత్య చరిత్ర

తుమ్మూరి రాంమోహనరావు



శాతవాహనుల తర్వాత తెలుగు నేలను కళింగులు,ఇక్ష్వాకులు, బృహత్పలాయనులు, ఆనంద గోత్రికులు,శాలంకాయనులు, విష్ణుకుండినులు, పల్లవులు,రేనాటి చోడులు, చాళుక్యులు,రాష్ట్రకూటులు,కాకతీయులు పరిపాలించారు.వీరిలో తూర్పు చాళుక్యులు 7వ శతాబ్దమునుండి 11 వ శతాబ్దము దాకా ఈ ప్రాంతాన్ని అటు సామంతులుగాను, ఇటు స్వతంత్రులుగానూ పరిపాలించటం జరిగింది .వీరి కాలంలోనే తెలుగు భాష శాసనరూపంలో కనిపిస్తున్నది. అంతకు ముందు పాలించిన రాజుల హయాం లో సంస్కృత ప్రాకృత భాషలు రాజభాషలుగా లేదా పరిపాలనా భాషగా ఉండి తెలుగు కేవలం జనుల భాషగా ఉండిపోయింది.

ఆధారం లేనిదే ఏదైనా నిర్ధారించటం కష్టమైన పని.తొలిదశలో తెలుగు భాషకు సంబంధించిన ఆధారాలు శాసనాల రూపంలో లభిస్తున్నాయి.శాసనం అంటే ఒక సంఘటనకు చెందిన వివరాలను శిలాఫలకం పైననో, రాగి రేకు పైననో అక్షర రూపంలో చెక్కటం. శిలలపై రాయబడి ఉంటే శిలా శాసనము అనీ, రాగిరేకుల పై రాసి ఉంటే తామ్ర శాసనమనీ పిలుస్తారు. అలా మనకు లభించేలా తొలి తెలుగు శాసనం క్రీస్తు శకం 848 లో పండరంగడు రాయించిన అద్దంకి శాసనం.ఈ శాసనంలో తెలుగు ఛందమైన. తరువోజ పద్యాలు కన్పిస్తాయి.

పట్టంబు గట్టిన ప్రథమంబు నేడు బలగర్వ మొప్పగ బైలేచి సేన పట్టంబుగట్టించిప్రభుబండరంగు బంచిన సామంత పదువతో బోయ కొట్టము ల్వండ్రెండు గొని వేంగినాటి గొఅల్చియ త్రిభువనాంకుశ బాణ నిల్చి కట్టెపు దుర్గంబు గడు బయల్సేసి కందుకూర్బెజవాడ గవించె మెచ్చి.

ఇది మన తెలుగు భాష వైభవానికి పునాది రాయి వంటిది. అలాగే క్రీస్తు శకము 945 లో కరీంనగర్ జిల్లాలోని కురిక్యాల వద్దగల బొమ్మల గుట్టమీదిశాసనంలో సంస్కృత ,కన్నడపద్యాలతో పాటు తెలుగు కందపద్యాలు ఉన్నాయి.

1.జిన పూజల్సేయుచున్కి జిన మునులకు నత్తిన యన్న దానం బీవుట జినవల్లభు బోలంగలరె జిన ధర్మపరుల్

2. దినకరుసరి వెల్గుదుమని జినవల్లభు నొట్టనెత్తు జితకవిననున్ మనుజుల్గలరే ధాత్రిం వినుతిచ్చెదు ననియవ్వత్త్ర విబుధ కవీంవూదుల్

3. ఒక్కొక్క గుణంబ కల్గుదు రొక్కొణ్డిగా కొక్కలక్క లేవెవ్వరికిం లెక్కింప నొక్కొ లక్కకు మిక్కిలి గుణపక్షపాతి గుణమణి గుణముల్

కురిక్యాలను పాలించే జైన ప్రభువు జినవల్లభుడు ఈ శాసనంవేయించాడు.జినవల్లభుడు కన్నడంలో భారతంరాసిన పంపమహాకవికిసోదరుడు.పంపమహాకవి కరీంనగర్ జిల్లాలోని వేములవాడను పరిపాలించిన రెండవఅరికేసరి ఆస్థానకవి. వీరికి సమకాలికుడు మిత్రుడు మల్లియ రేచన నన్నయ భారతంకంటే ముందే కవిజనాశ్రయము అనే ఛందోనియమ గ్రంథం కంద పద్యాలలోరచించాడు.అదికథాకావ్యం కాకపోవడంతో తొలిరచనగా ప్రసిద్ధికి రాలేదు.అలాగే పంపన (పద్మకవి) తెలుగులో జినేంద్రపురాణం రాసినట్లుతేల్చినా

దాని రాతప్రతి దొరకక పోవటం దురదృష్టకరం.పంపనకే పద్మకవి అనేపేరున్నట్లుగా కూడా పరిశోధకులు నిర్ధారించారు. పద్మకవి రాసినాడని చెప్పే జినేంద్రపురాణం నుంచి లభిస్తున్నదొకే ఒక సీసపద్యం. అది...

'హరినిలయంబును హరినిలయంబును విషధరాఢ్యంబును విషధరాఢ్య
మప్సరోమయమును నప్సరోమయమును వనవిలాసమును బావనవిలాస
మున్నత కరిశృంగ మిందుకాంతస్రవ మిందుకాంత
మురుకలనకులంబు నురుకలనకులంబు నంశుకాంతద్యోతి తాంశుకాంత
మొనర నవశతసాహస్రయోజనోన్న
తనమును బదివేలు యోజనా లమరువలయు
గలిగి కనకాద్రి కిన్నూట గలిగి తనరి
ప్రథితమై యొప్పు మందర పర్వతంబు'

ఈ పద్యం చిత్రకవిత అని, ఈ చిత్రకవిత్వాన్ని నన్నెచోడుడు వంటి కవులు పదవశతాబ్దంలోనే రచించారని, ఈ పద్యం పద్మకవిగా పేరుపొందిన పంపనదని నిడుదవోలు వేంకటరావు నిరూపించే ప్రయత్నం చేసారు. ఇదంతా నన్నయకు పూర్వం తెలుగు భాష స్థితి. (ఇంకా వుంది)

---

## కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుడు

(48 వ పేజీ తరువాయి)

ఆమెకు రాజుగారి వల్ల ప్రమాదం రావచ్చు అన్న భయం తో జాగర్తలు చెప్పి మాధవుని కి కూడా ఆమెను అందకుండా దాచి మాధవుడు మాలిని ఇంటికి వస్తే బయటకు గెంటేసి ఇంక ఈ ఇంటికి రావద్దని హెచ్చరించారు . దాంతో మాధవుడు పిచ్చి వాడైనాడు.ఎవరైనా పిలిచి అన్నం పెడితే తింటున్నాడు లేక పోతే లేదు. ఒక నాడు కొంతమంది వేంకటేశ్వర స్వామి భక్తులు స్వామి భజన చేసుకుంటూ తిరుమల తిరుపతి కొండ కు వెళుతుంటే మాధవుడు వారి వెనుక భజన చేసుకుంటూ కొండకు వెళ్ళినందున అతని పాపాలు నశించి భగవంతుని అనుగ్రహం తో మాధవుడు " ఆకాశరాజు గా జన్మించారు .వారి కుమార్తెగా పద్మావతీ అమ్మవారు అవతరించారు . ఆకాశరాజు ఈమెను వేంకటేశ్వర స్వామి కి ఇచ్చి వివాహం చేసి అల్లుడు గా పొందే భాగ్యం లభించింది. కేవలం మనం వేంకటేశ్వర స్వామి వారి నామం తలుచు కుంటూ తిరుమల తిరుపతి కొండ చేరితే చాలు సకల పాపాలు నశిస్తాయి గాన "వేంకటాద్రి " అని కూడా పిలుస్తారు . మనం తిరుమల తిరుపతి కొండ స్వామి ని తొలుచు కుంటూఎక్కి తే చాలట మనకు గల సకల పాపాలు నశిస్తాయి అని పురాణాలు తెలియజేస్తున్నాయి . దీనికి ఆధారం గా ఒక ఐతిహ్యముంది. ఒక నాడు శ్రీ మన్నారాయణుడు ఆది శేషునితో నీవు కలియుగం లో ఒక పెద్ద పర్వతం గా అవతరిస్తే నేను నీకొండ పై వేంకటేశ్వరుని గా అవతరించాలని ఉంది అన్నారు . వెంటనే ఆదిశేషుడు నమస్కరించి నాకు ఒక కోరిక ఉంది అది తీరిస్తే తప్పనిసరిగా వెళతా అన్నాడు . దాంతో స్వామి ఏనాడూ నీకంటూ ఏకోరికా కోరుకో లేదు.గాన కోరుకో నీవు ఏది అడిగినా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను .అంటే ఆదిశేషుడు నేను కొండగా మారిన తరువాత ఆ కొండను ఎవ్వరు చేరినా వారి సర్వపాపాలు నశించాలని కోరాడు . దానికి స్వామి ఆదిశేషుని కోర్కె అంగీకరి స్తూ నీకోసం కోరుకో కుండా భక్తుల కోసం కోరావు గాన ఈ కొండను " శేషాద్రి" అని నీ పేరు తోనే పిలుస్తారని తెలియజేసారు . శేషాద్రి అనడానికి ఇంకో ఐతిహ్యం ఉంది.

(ఇంకా ఉంది)



భారత హాకీ టీమ్



స్వప్నిల్ కుషేల్



అమన్ సెహ్రావత్


ఆగస్టు 15న తెలంగాణలో
రైతు స్వరాజ్యం
ప్రజలందరికి
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు
సాగుకు జీవం
రైతుకు ఊతం
నేడు సీతారామ ప్రాజెక్ట్
పంపుల ప్రారంభం
నేడు రూ. 2 లక్షల వరకు
రైతు రుణమాఫీ
మాటిచ్చాం.. నిలబెట్టుకున్నాం..
ఇది చరిత్ర ఎరగని సాయం - మన రైతన్నల శ్రమకు న్యాయం
ప్రచురించిన వారు: వ్యవసాయ శాఖ, తెలంగాణ ప్రభుత్వం